
వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 04, మే 2024 16 పేజీలు

# బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా రాకేష్‌రెడ్డి

● అధికారికంగా ప్రకటించిన అధినేత కేసీఆర్

16 పేజీలో



వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :

నల్లగొండ-ఖమ్మం-వరంగల్ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ బీఆర్ఎస్ అభ్యర్థిగా ఏనుగుల రాకేశ్‌రెడ్డిని ఖరారు చేశారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం పార్టీ అధినేత కేసీఆర్ అధికారిక ప్రకటన చేశారు. హనుమకొండ జిల్లాలోని హసన్‌పర్తి మండలం వంగపహాడ్ గ్రామానికి చెందిన రాకేష్‌రెడ్డి బిట్స్ పిలానిలో ఎంఎస్ పూర్తి చేశారు. పలు అంతర్జాతీయ కార్పొరేట్ కంపెనీల్లో ఉద్యోగాలు చేసిన ఆయన రాజకీయాలపై ఆసక్తితో 2013లో బీజేపీలో చేరారు. సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన రాకేష్‌రెడ్డి బీజేపీలో అంచెలంచెలుగా ఎదుగుతూ బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శిగా, రెండు సార్లు రాష్ట్ర అధికార



పోలింగ్ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి

ఈవీఎంల పరిరక్షణకు కూలర్లను ఏర్పాటు చేయాలి

- కొనసాగుతున్న శిక్షణ
- వామ్మో ఎండలే ఎండలు
- బెంబేలెత్తిస్తున్న వడగాల్పులు
- సౌకర్యాలు పెంచాలని విన్నపాలు
- రిసీవింగ్ కౌంటర్లు పెంచాలి
- ట్రాన్స్‌ఫోర్ట్ సౌకర్యాల కోసం
- అదనపు బస్సులను ఏర్పాటు చేయాలి
- మహిళా సిబ్బందిని రిజర్వ్‌లో నియమించాలి

వివరాలు 2 లో..

# పోలింగ్ సిబ్బందిలో టెన్షన్...టెన్షన్




వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :

కొద్ది రోజులుగా మండుతున్న ఎండలు పోలింగ్ సిబ్బందిని భయాందోళనకు గురిచేస్తున్నాయి. ఈనెల 13వ తేదీన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లోకసభ ఎన్నికలు జరుగనున్నాయి. ఈ ఎన్నికల నిర్వహణకు సంబంధించి పోలింగ్ సిబ్బందిని నియమించారు. ఈ పోలింగ్ సిబ్బందికి కొద్ది రోజులుగా దశలవారీగా శిక్షణను ఇస్తున్నారు. మొదటి దశలో పోలింగ్ సిబ్బంది తాము పనిచేసిన నియోజకవర్గ కేంద్రాల్లో శిక్షణ ఇచ్చారు. అనంతరం నియోజకవర్గాలను కేటాయించి ఆ కేంద్రాల్లో రెండో దశ శిక్షణ ఇస్తున్నారు. ఈ శిక్షణ కేంద్రాల్లో పాల్గొన్న పోలింగ్ సిబ్బంది మధ్య మండు తున్న ఎండలపై చర్చ కొన సాగు తుంది. వామ్మో..ఎండలు అంటూ భయాందోళన చెందు తున్నారు. మే 13వ తేదీ ఇంకా ఎండలు ముదురు తాయని వడగాల్పుల మధ్య ఎలా విధులను నిర్వ ర్తించాలో..? అంటూ బెంబేలెత్తు తున్నారు.

**ఈవీఎంల కోసం కూలర్లను ఏర్పాటు చేయాలి..**

ఆయా నియోజకవర్గ కేంద్రాల్లో కొన సాగుతున్న శిక్షణ కేంద్రాలను అధికారులు సందర్శిస్తున్నారు. ఇలా అధికారులు



16 పేజీలో



# మిల్లుల్లో అక్రమాలపై అధికారుల కొరడా

2 లో..

- సాయి సహస్ర రైస్ మిల్లును జప్తు చేసిన సివిల్ సప్లై అధికారులు
- రూ.12 కోట్ల విలువ చేసే సిఎంఆర్ బియ్యం కాజేసిన మిల్లు యాజమాన్యం
- సాయి సహస్ర మిల్లుల్లో ధాన్యం విక్రయించరాదు
- ములుగు జిల్లా పౌరసరఫరాల అధికారి బండారి రాంపతి

ములుగు, ప్రభాతవార్త :

ములుగు జిల్లా కేంద్రంలోని జీవంతరావు పల్లె గ్రామానికి వెళ్లే రోడ్డు మార్గంలో ఉన్న సాయి సహస్ర రైస్ మిల్లు ను సివిల్ సప్లై అధికారులు ఎట్టకేలకు శుక్రవారం జప్తు చేశారు. 2019, 2020 సంవత్సరంలో సేకరించిన సిఎంఆర్ ధాన్యం సుమారు 12 కోట్ల విలువ గల బియ్యం ప్రభుత్వానికి అప్ప గించ కుండా అక్రమంగా అమ్ముకొని సొమ్ము చేసు కున్నారు. బియ్యం కాజేసిన విషయాన్ని ప్రభాతవార్త లో ప్రచురితం



# పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎంపిడిఓలతో ఏర్పాట్లపై సమీక్ష
- ఈ నెల 5వ తేదీలోగా ఓటరు సమాచార చీటీల పంపిణీ పూర్తి చేయాలి
- మే 10 నాటికి అన్ని ఏర్పాట్లును సిద్ధం చేయాలి
- వరంగల్ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

వరంగల్ కలెక్టరేట్, మే 3, ప్రభాతవార్త:

ఈ నెల 13వ తేదీన జరగనున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా పోలింగ్ కేంద్రాల వద్ద కనీస సదుపాయాల కల్పన త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను పంచాయతీ కార్యదర్శులు, వైద్యాధికారులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లతో పోలింగ్ కేంద్రాల వద్ద కనీస సదుపాయల ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయా మండలాల పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో తాగునీరు, విద్యుత్ లైట్లు, పారిశుద్ధ్య నిర్వహణ, షెడ్ నెట్ల ఏర్పాటే, ఫ్యాన్లు, పోలింగ్ సిబ్బందికి బోజన, వైద్య సేవలు, తదితర సదుపాయాల కల్పనపై అధికారులను కలెక్టర్ వివరాలు అడిగి తెలుసు కున్నారు. మే 10 నాటికి అన్ని వసతులు పూర్తిచేసి ఏర్పాట్లను సిద్ధంగా ఉంచాలని అన్నారు. అదేవిధంగా ఈ నెల 5వ తేదీలోగా ఓటరు సమాచార చిటిల పంపిణీ వందశాతం పూర్తి చేయాలని కలెక్టర్ ప్రావీణ్య ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద వయోవృద్ధులు,

# పోలింగ్ సిబ్బందిలో టెన్షన్..టెన్షన్

మొదటి పేజీ తరువాయి

వచ్చినప్పుడు..తాము విధుల నిర్వహణ పరంగా ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఏకరువు పెడుతూ వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని పోలింగ్ సిబ్బంది విజ్ఞప్తి చేస్తు న్నారు. ప్రధానంగా ఎండాకాలంలో వేడికి ఈవీఎంలు మరమ్మతుకు గురయ్యే ప్రమాదం ఉందని శిక్షణా కేంద్రాల్లో శిక్షకులే చెబుతున్నందున పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంల పరిరక్షణ కోసం కూలర్లను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. చల్లటి మంచి నీటి సౌకర్యాలను కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**రిసీవింగ్‌లో ఇక్కట్లు..**

ఈనెల 13వ తేదీన లోకసభ ఎన్నికలు జరుగున్నాయి. ఈ ఎన్నికల విధులకు నియమితులైన పోలింగ్ సిబ్బంది ఈ నెల 12వ తేదీనే తమకు కేటాయించిన నియోజకవర్గ కేంద్రాలకు వెళ్లి డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో పోలింగ్ మెటీరియల్‌ను తీసుకోవాల్సి ఉంటుంది. ఈ మెటీరియల్‌ను చెక్ చేసుకున్న అనంతరం పోలింగ్ మెటీరియల్‌తో తమకు కేటాయించిన బస్సుల్లో అదే రోజు సాయంత్రం పోలింగ్ కేంద్రాలకు వెళ్లాల్సి ఉంది. ఇలా పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది తమకు కేటాయించిన భవనాలను, అందులోని అరకొర సౌకర్యాలను చూసి షాక్కు గురికావడం సర్వసాధారణంగా మారింది. ఏళ్ల తరబడి వినియోగం లేని బడులను కూడా పోలింగ్ కేంద్రాలుగా కేటాయించిన సందర్భాలు ఉన్నవి. ఆ బడుల్లోని రూంలలో ఉన్న ఫ్యాన్‌లు పనిచేయవు. తాత్కాలిక కరెంట్ సౌకర్యం కల్పిస్తారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి పోలింగ్ కేంద్రాలకు వెళ్లే సరికి సాయంత్రం, రాత్రి అవుతుంది. ఈ సాయంత్రం, రాత్రి వేళల్లోనే ముందు రోజు చేయాల్సిన పనులతో పోలింగ్ సిబ్బంది తలమునకలవుతారు. కరెంటు ఉండదు..ఉన్నా..సరైన వెలుతురు ఉండదు..సెల్‌ఫోన్ లైట్లలో పనులు చేసుకున్న సందర్భాలు ఉన్నాయి. ఇలా అనేక ఇక్కట్ల మధ్య పోలింగ్‌ను పూర్తి చేసుకుని తిరుగుముఖం పట్టిన సిబ్బందిని రిసీవింగ్ కౌంటర్ల వద్ద నెలకొన్న అసౌకర్యాలతో మరింతగా ఇబ్బందులకు గురవుతున్నారు. రిసీవింగ్ కౌంటర్లను తక్కువగా ఏర్పాటు చేయడంతో..ఆ కౌంటర్ల వద్ద గంటల తరబడి బారులు తీరాల్సి వస్తుందని వాపోతున్నారు. మండుతున్న ఎండల్లో విధులను నిర్వర్తించి వచ్చిన పోలింగ్ సిబ్బందికి ఇబ్బందులు ఎదురవకుండా ఉండడానికి రిసీవింగ్ కౌంటర్లను ఎక్కువ సంఖ్యలో ఏర్పాటు చేయాలని పోలింగ్ సిబ్బంది అధికారులను వేడుకుంటున్నారు.

**గంటల కొద్దీ బస్సుల్లోనే ఉండాల్సి రావడం..**

పోలింగ్ ముగిసిన తరువాత పోలింగ్ కేంద్రాల నుంచి పోలింగ్ సిబ్బంది, మెటీరియల్‌ను తరలించే విధానంలో మార్పులు రావడం లేదు. ఒకే రూట్‌లో ఉన్న వాటికి ఒకే బస్సును కేటాయించడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. అధిక సంఖ్యలో పోలింగ్ సిబ్బంది ఉండడం, పోలింగ్ మెటీరియల్‌తో పాటు పోలీస్ సిబ్బందితో ఆ బస్సు కిటకిటలాడుతున్నా పట్టించుకునే వారే కరువైనారు. హడావుడిగా పోలింగ్ పనులను పూర్తి చేసుకుని తమకు కేటాయించిన బస్సుఆ రూట్‌లో ఉన్న పోలింగ్ కేంద్రాల వద్ద వేచిఉండాల్సి వస్తుంది. ఓటర్లు పోలింగ్ కేంద్రానికి సకాలంలో రాకుండా చివరి సమయంలో రావడంతో ఆయా కేంద్రాల్లో పోలింగ్ ప్రక్రియ ఆలస్యమవుతుంది. ఆ పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు గంటల తరబడి పోలీస్ బందోబస్తు మధ్య బస్సులో ఉండాల్సి వస్తుండడంతో పోలింగ్ సిబ్బంది అస్వస్థతకు గురవుతున్నారు. అందువలన ట్రాన్స్‌పోర్ట్ సౌకర్యాలను పెంచి పోలింగ్ పనులను పూర్తి చేసుకున్న వారిని సకాలంలో రిసీవింగ్ కేంద్రాలను తరలించే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**రిజర్వ్‌లో మహిళా సిబ్బందిని నియమించాలని..**

పోలింగ్ విధులను నిర్వర్తించడంలో మహిళా సిబ్బంది ఇబ్బందులకు



గురవుతున్నారు. గత ఎన్నికల్లో వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న నియోజకవర్గాలకు మహిళా పోలింగ్ సిబ్బందిని నియమించారు. ములుగులో పని చేస్తున్న మహిళా సిబ్బందిని భద్రాచలంలో డ్యూటీ వేయడంతో మహిళా సిబ్బంది పడరాని పాట్లుపడ్డారు. ఈ మండుతున్న ఎండలతో మహిళా సిబ్బందికి ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉన్నందున వారిని రిజర్వ్‌లో నియమించాలని కోరుతున్నారు. అధిక ఓట్లు ఉన్న పోలింగ్ కేంద్రాల్లో రిజర్వ్‌లో ఉన్న పోలింగ్ సిబ్బందిని అదనంగా నియమించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**పోలింగ్ శాతంపై ఎండల ప్రభావం..**

పోలింగ్‌పై ఎండల ప్రభావం చూపెట్టనుంది. నానాటికి ఎండలు మండుతుండడంతో రాజకీయ పార్టీల విన్నపం మేరకు గంట సమయాన్ని పెంచారు. ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ సమయం ఉండేది. ప్రస్తుతం సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహించాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. దీంతో పోలింగ్ సిబ్బందికి ఇబ్బందులు ఎదురుకానున్నాయి. పోలింగ్ ముగించుకుని రిసీవింగ్ కౌంటర్లకు వెళ్లి అక్కడ పోలింగ్ మెటీరియల్‌ను అప్పగించే వరకు రాత్రి అవుతుందని, ఆ రాత్రే తమ తమ ఇళ్లకు తిరుగుముఖం పట్టి చేరుకునే వరకు అర్ధరాత్రి దాటుతుందని భయాందోళన చెందుతున్నారు. ఎండలతో ఓటర్లు సాయంత్రమే పోలింగ్ కేంద్రాలకు ఎక్కువగా తరలివచ్చే అవకాశం ఉందని, ఆరు తరువాత కూడా చాలా పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు తమ తమ ఓటుహక్కును వినియోగించుకునే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. ఓట్ల పరంగా రాజకీయ పార్టీలు అనుసరిస్తున్న తీరుపై కూడా సర్వత్రా నిరసన వ్యక్తమవుతుంది. ఎండాకాలంలో ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు రావడానికి ఇబ్బందులు పడతారంటూ గంట సమయాన్ని పెంచాలని ఎన్నికల సంఘాన్ని కోరిన రాజకీయ పార్టీలు ఈ ఎండాకాలంలో ఎన్నికల నిర్వహణపై అభ్యంతరాలు తెలుపలేకపోయాయని..పోలింగ్ కేంద్రాల్లో కూలర్ల వంటి సౌకర్యాలను కల్పించాలని కోరలేకపోయాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

పోలింగ్ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి :

పెరుమాండ్ల సాంబమూర్తి (టీపీటీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు)

ఎన్నికల్లో పోలింగ్ సిబ్బంది ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించాలి. ఈవీఎంల రక్షణకు పోలింగ్ కేంద్రాల్లో కూలర్లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా కలదు. ట్రాన్స్‌పోర్టేషన్ సౌకర్యాలను పెంచాలి. రిసీవింగ్ కౌంటర్లను పెంచి పోలింగ్ సిబ్బందికి సహకరించాలి. మహిళా పోలింగ్ సిబ్బందిని రిజర్వ్‌లో ఉంచాలి. చల్లటి తాగునీటి సౌకర్యాన్ని కల్పించాలి. ఎక్కువ ఓట్లు ఉన్న పోలింగ్ కేంద్రాల్లో అదనపు సిబ్బందిని నియమించాలి. రిసీవింగ్ కేంద్రంలో పోలింగ్ సిబ్బందికి ఉన్న సందేహాలను నివృత్తి చేయడానికి హెల్ప్‌లైన్ కౌంటర్లను నియమించాలి. పోలింగ్ ముగిసి పనులు పూర్తి చేసుకున్న పోలింగ్ సిబ్బందిని ఆ రూట్‌లో ఇతర పోలింగ్ కేంద్రాల పోలింగ్ సిబ్బంది కోసం గంటల తరబడి బస్సుల్లో వేచిఉండకుండా నేరుగా రిసీవింగ్ కేంద్రాలకు తరలించే విధంగా అదనపు బస్సులను ఏర్పాటు చేయాలి.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన టిఆర్ఎస్ నాయకులు

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం ఆద్వర్యంలో చొప్పదండి మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు జిల్లా ఫోరమ్ అధ్యక్షులు ఎండి షఫిక్ రహ్మాన్ పాషా, భూపాలపట్నం మాజీ సర్పంచ్ తోడేటి దేవిడ్, రాగంపేట మాజీ ఉపసర్పంచ్ ఎరుకల శ్రీనివాస్ గౌడ్‌లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ముస్లిం మైనార్టీ ప్రజలు కాంగ్రెస్ కరీంనగర్ ఎంపి అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావుకు అండగా ఉంటామని షఫిక్ రహ్మాన్ పాషా అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ముద్దం తిరుపతిగౌడ్, సింగిల్ విండో వైస్ చైర్మెన్ ముద్దం మల్లేష్ గౌడ్,వైస్ ఎంపిపి మునిగాల విజయలక్ష్మి చందు గౌడ్, కౌన్సిలర్‌లు పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్, కొట్టె అశోక్, భూపాలపట్నం మాజీ సర్పంచ్ మునిగాల సుధాకర్ గౌడ్, మాజీ మార్కెట్ డైరెక్టర్ బైరగోని ఆనంద్‌గౌడ్, ఎరుకల పర్శరాములు గౌడ్, పాకాల నారాయణ గౌడ్, నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో కాంగ్రెస్ పార్టీలోకి ఆకుల మహేందర్ .....??

ఓదెల, ప్రభాత వార్త:



బిఆర్ఎస్ పార్టీ నాయకుడు ఆకుల మహేందర్ రెండు రోజులలో కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నట్లు విశ్వాసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ఆకుల మహేందర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు బిఆర్ ఎస్ పార్టీ తరపున ఓదెల మండల జడ్పిటిసి విద్యార్థి గా పోటీ చేయగా ఎన్ని కలలో స్వల్ప మెజార్టీతో ఓడిపోయారు. త్వరలో కాంగ్రెస్ పార్టీలో చేరడానికి నాయకులతో, కార్యకర్తలతో మంతనాలు చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది.

## కొండగట్టు అంజన్న హుండీ ఆదాయం 88.3 లక్షలు

మల్యాల, ప్రభాత వార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి హుండీ ఆదాయాన్ని శుక్రవారం లెక్కించారు. ఈ సందర్భంగా 36 రోజులకు గాను ఆలయంలోని 12 హుండీలలో భక్తులు వేసిన కానుకలను లెక్కించగా అందులో నగదు 88 లక్షల 3వేల 608 గ్రాములు, మిశ్రమ వెండి రెండు కిలోల 11 గ్రాములు, 27 విదేశీ కరెన్సీలు ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. లెక్కింపు కార్యక్రమంలో ఇంచార్జీ ఈవో చంద్రశేఖర్, ఏఈవో అంజయ్య, సూపరిండెంట్లు శ్రీనివాస్ శర్మ, సునీల్ పాల్గొన్నారు.

# మిల్లుల్లో అక్రమాలపై అధికారుల కొరడా

మొదటి పేజీ తరువాయి

కావడంతో సంబంధిత అధికారులు విచారణ మరింత లోతుగా చేపట్టారు. గత మూడేళ్ల క్రితం ములుగు జిల్లాలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిఎంఆర్ ధాన్యం కొనుగోలు చేసి రైస్ మిల్లులకు కేటాయించింది. అందులో భాగంగానే ములుగు జిల్లా కేంద్రంలోని సాయి సహస్ర రైస్ మిల్లుకు కూడా సిఎంఆర్ ధాన్యం కేటాయించింది. సిఎంఆర్ ధాన్యం మర ఆడించి ప్రభుత్వానికి బియ్యం సకాలంలో నిబంధనల మేరకు అప్పగించాల్సి ఉండగా సుమారు పన్నెండు కోట్ల విలువ చేసే ధాన్యం బియ్యం చేసి అక్రమంగా అమ్ముకున్నారు. ములుగు జిల్లా కేంద్రంలో ఉన్న రైస్ మిల్లులో సిఎంఆర్ ధాన్యం కాజేయడాన్ని అప్పట్లో వార్త దినపత్రిక పతాక శీర్షికన ప్రచురించింది. దీనిపై సివిల్ సప్లై ఉన్నతాధికారులు, జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమై మిల్లుపై చర్యలు వేగవంతం చేశారు. ఈ క్రమంలో మిల్లు యజమానితో పాటు రైస్ మిల్లుపై టాస్క్ పోర్సు అధికారులు దాడులు చేసి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసి కేసులు నమోదు చేశారు. అలాగే ములుగు తహసీల్దార్ సత్యనారాయణ స్వామి రెవెన్యూ రికవరీ యాక్ట్ నమోదు చేసి మిల్లును సీజ్ చేసేందుకు చర్యలు తీసుకుంటున్న క్రమంలో మిల్లు యాజమాన్యం కోర్టుకు వెళ్లి ధాన్యం వర్షానికి తడిసి చెడిపోయాయని పేర్కొంటూ ఆర్డర్ తీసుకు వచ్చి మిల్లును యథేశ్చగా నడుపుకుంటున్నాడు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు రావడం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ప్రభుత్వం ఆదేశం



మేరకు సంబంధిత శాఖ మంత్రి సిఎంఆర్ ధాన్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన కుంభకోణాలను మరోసారి బయట పెట్టి అక్రమాలకు పాల్పడిన మిల్లర్లపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీనితో రాష్ట్ర వ్యాప్త సివిల్ సప్లై కమీషనర్‌తో పాటు జిల్లా స్థాయి అధికారులు స్పందించి అక్రమాలకు పాల్పడిన మిల్లర్లపై చర్యలకు ఉపక్రమించారు. ఈ నేపథ్యంలో ములుగు జిల్లాలో అక్రమాలకు పాల్పడి కోట్లాది రూపాయలు కాజేసిన



మిల్లులపై చర్యలు తీసుకోవాలని వార్త జిల్లా టాబ్లాయిడ్‌లో కథనం ప్రచురితమైంది. తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణా భివృద్ధి శాఖ మంత్రి సీతక్క నియోజకవర్గ పరిధిలో ఉండటంతో అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి మిల్లును జప్తు చేశారు.

**సాయి సహస్ర రైస్ మిల్లులో ధాన్యం విక్రయించరాదు**

**ములుగు జిల్లా సివిల్ సప్లై అధికారి బి. రాంపతి**

ములుగు జిల్లా కేంద్రంలోని సాయి సహస్ర రైస్ మిల్లులో ధాన్యం విక్రయాలు జరిపి రైతులు మోసపోరాదని ములుగు జిల్లా సివిల్ సప్లై అధికారి బందారి రాంపతి సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి సేకరించిన సిఎంఆర్ ధాన్యం కు సంబంధించిన బియ్యం ప్రభుత్వానికి ఇవ్వాల్సి ఉండగా వాటిని అక్రమంగా అమ్మి సొమ్ము చేసుకొని ప్రభుత్వాన్ని మోసం చేశాడని ఆయన తెలిపారు. సుమారు రూ. 12 కోట్ల రూపాయల విలువ చేసే బియ్యం అమ్ముకొని పలు అక్రమాలకు పాల్పడినందున మిల్లును జప్తు చేశామని ఆయన వివరించారు.

## రాష్ట్రపతిని కలిసిన హుసేన్‌నాయక్

*గూడూరు, మే 3, ప్రభాతవార్త*

జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుడిగా నియమితుడైన తర్వాత గూడూరు మండలానికి చెందిన జాటోతు హుసేన్‌నాయక్ శుక్రవారం తొలిసారి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మును మర్యాద పూర్వకంగా కలిసారు. మండలంలోని మచ్చర్ల గ్రామానికి చెందిన బిజెపి రాష్ట్ర నాయకుడు హుసేన్‌నాయక్ ఇటీవల తెలంగాణా రాష్ట్రం నుండి జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుడిగా నియమితుడైన విషయం తెలిసిందే. కాగా శుక్రవారం కమీషన్ ఛైర్మన్ సహా సభ్యులందరు ఢిల్లీలోని రాష్ట్రపతి కార్యాలయానికి వెళ్లి రాష్ట్రపతిని కలిసి మాట్లాడారు. రాష్ట్రపతిని కలిసిన అనంతరం హుసేన్‌నాయక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశంలోని గిరిజన వర్గాల అభివృద్ధి కోసం, అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తున్నదన్నారు. రాష్ట్రపతిగా ద్రౌపదిముర్ము నియామకం గిరిజన సామాజిక వర్గానికి



దక్కిన అరుదైన గౌరవంగా ఆయన హర్షం వ్యక్తం చేసారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి పెద్దెత్తున ఎస్టీ కమీషన్ నిధులు కేటాయించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు.




## భారాస పార్టీ పార్లమెంటు సన్నాహ సమావేశం

*ప్రభాతవార్త కన్నాయిగూడెం*

కన్నాయిగూడెం మండలం లక్ష్మీపూరం గ్రామంలో మండల భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్ష్యుడు సుబ్బుల సమ్మయ్య,లక్ష్మీపురం భారస గ్రామ అధ్యక్షుడు నామని తిరుపతి అద్వర్యంలో పార్లమెంటు సన్నాహ సమావేశం ఏర్పాటు చేసారు. ఈ కార్యాక్రమానికి ముఖ్యఅతిధిగా ములుగు జిల్లా మాజి గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవిందునాయక్ హాజరయ్యారు.అనంతరం మండల భారస శ్రేణుల అధ్వర్యంలో ములుగు జిల్లా భారస అధ్యక్షుడు కాకులమరి లక్ష్మన్‌రావు పుట్టిన రోజు వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.అనంతరం గోవిందునాయక్ మాట్లాడుతు పార్లమెంటు ఎన్నికల్లో భారస నాయకులు,కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి మాలోత్ కవితను అత్యధిక మెజారిటి తో గేలిపించాలని అన్నారు.అలాగే కాంగ్రెస్ పార్టి అమలు కాని వాగ్ధానాలు చేసి రాష్ట్ర ప్రజలను మోసం చేసారని అన్నారు. రాష్టంలో భారస పార్టి అధికారంలో ఉన్నా సమయంలో ప్రజలకు ప్రవేశ పేట్టిన అన్ని పథకాలు అమలు చేసారని అన్నారు.కాబట్టి మండల ప్రజలు గమనించి కారు గుర్తుకు ఓటు వేయ్యాలని మండల ప్రజలకు తేలిపారు.ఈ కార్యక్రమంలో భారస నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గోన్నారు.

## తీన్మార్ మల్లన్నను కలిసిన సమ్మయ్యగౌడ్

*కేసముద్రం, మే 3, ప్రభాతవార్త*



ఖమ్మం, వరంగల్, నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ శాసనమండలి సభ్యుడిగా కాంగ్రెస్‌పార్టీ పక్షాన బరిలో ఉన్న తీన్మార్ మల్లన్నను కేమసముద్రంకు చెందిన గోపా డివిజన్ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్యగౌడ్ బృందం శుక్రవారం కలిసారు. మల్లన్న శుక్రవారం నల్లగొండ కలక్టరేట్‌లో నామినేషన్ దాఖలు చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సమ్మయ్యగౌడ్ బృందం ఆయనను కలిసి తమ మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా సమ్మయ్యగౌడ్ మాట్లాడుతూ కేసముద్రం మండలంలో ఉన్న దాదాపు రెండు వేల మంది గ్రాడ్యుయేట్ ఓటర్ల ఓట్లు మల్లన్నకు వేయించేందుకు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి తామంతా ప్రత్యక్షంగా కృషి చేస్తామన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన కాంగ్రెస్ నాయకుడి మృతి

### నివాళులర్పించిన ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకులు

### కన్నీటి వీడ్కోలు మధ్య అంత్యక్రియలు

*గూడూరు, మే 3, ప్రభాతవార్త*

నాలుగు మాసాల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మండలంలోని గాజులగట్టు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు గోపగాని మహేందర్ (50) గురువారం రాత్రి మృతి చెందాడు. కాగా ఆయన పార్థీవ దేహాన్ని అదే రాత్రి అతని స్వగ్రామానికి తరలించారు. కాగా శుక్రవారం ఉదయం నుండే మండలానికి చెందిన వివిధ హోదాల కాంగ్రెస్‌పార్టీ నాయకులు మహేందర్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇదిలా ఉండగా విషయం తెలుసుకున్న మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ కూడా గాజులగట్టు గ్రామానికి వెళ్లి మహేందర్ మృత దేహాన్ని సందర్శించారు. పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన కుటుంబాన్ని కాంగ్రెస్‌పార్టీ అన్ని విధాలుగా ఆదుకుంటుందని ధైర్యం చెప్పారు. అదేరోజు సాయంత్రం గ్రామస్తులు, పార్టీ



నాయకులు, బంధు మిత్రుల కన్నీటి వీడ్కోలు మధ్య మహేందర్ అంత్య క్రియలు నిర్వహించారు. నాలుగు నెలల క్రితం గూడూరులోని నర్స ంపేట రోడ్డులో ఉన్న పై టోల్‌బంగ్ వద్ద రోడ్డుపై ఉన్న మహేందర్‌ను వేగంగా వచ్చిన ద్విచక్రవానం ఢీకొట్టడంతో ఆయన తీవ్రంగా గాయ ంపడ్డాడు, చికిత్సకై హైదరా బా ద్‌లోని ఓ ఆసుపత్రికి తరలించగా నాలుగు మాసాలు మృత్యువుతో పోరాడి తుదిశ్వాస విడిచాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, కొడుకు ఉన్నారు.

## కుక్కల దాడిలో గొర్రెలు మృతి

*బచ్చన్నపేట, మే 3 ప్రభాతవార్త :*



మండలకేంద్రంలోని బచ్చన్నపేటలో జరిగిన కుక్కల దాడిలో గొర్రెలు మృతిచెందిన సంఘటన శుక్రవారం చోటు చేసు కుంది. వివరాలు ఈవి ధంగా ఉన్నాయి. బచ్చన ్నపేటకు చెందిన తుప్పతి మల్లేశ ం రోజుమాదిరిగానే దొడ్డిలో గొర్రెలను ఉంచగా కుక్కలు దాడ ి చేశాయి. ఈసంఘటనలో 19గ ొర్రెలు చనిప ోగా పది గొర్రెలు తీవ్రంగా గాయి ంపడ్డాయి. దొడ్డిలో 120గొర్రెలు ఉండగా మిగిలినవి పారి పోయాయి. చనిపోయిన వాటి విలువ సుమారు రెండులక్షల వరకు ఉంటుందని, ప్రభుత్వం ఆదు కోవాలని బాధితుడు కోరుతున్నాడు

**PUBLIC NOTICE**
**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL: AT PALACE HEIGHTS BUILDING: ABIDS : HYDERABAD**
**S.A.No. 200 OF 2023**
Between:
**G. Srinivas** S/o. Late Sri. G. Kashanna ...**Appellant/Petitioner**
AND
**The Andhra Pradesh State Financial Corporation & Others** ....**Defendants/Respondents**
To.
2. **Dr. Smt. K. Ramya** W/o. K. Anil Kumar, H.No.5-11-578, Vidhyaranya puri, Hanamkonda, Warangal-506001. **(Defendant No.2/ Respondent No.2)**
4. **Sri. N. Poornachander Rao,** S/o Shivaiah, Aged about: 65 yrs, Occ: Business, R/o. Dwarkanagar Colony, Dargah, Hyderabad-500008. **(Def No.4/Respt No.4)**
5. **Yusuf Khan,** C/o. Sri. Shyam Singh, Aged: Major, Occ: Business, R/o. 9-3-121, Rejimental Bazar, Secunderabad.
7. **Mr. C.V. Chary** S/o. Naga Charyulu, R/o. 3-9-61. Sharada Nagar, Ramanthapur, Hyderabad-500013.
Take notice that the above mentioned S.A.No.200 of 2023 is posted on **11.06.2024,** for your appearance. Hence, you are required to appear either in person or through your counsel, failing which the matter may be decided in your absence.
"BY THE ORDER OF COURT"
**Sd/- M/S. SHARAD SANGHI & ASSOCIATES**
**Advocates**
H.No.5-8-277 to 279, Flat No.302, Vansh Towers, Mahesh Nagar Colony, Nampally Station Road, Hyderabad-500001.
**Cell No: 98480 50544,**
**E-mail: Sanghisharad@gmail.com**

## వడదెబ్బతో వృద్ధుడు మృతి

*ప్రభాతవార్త కన్నాయిగూడెం*

మండలంలోని బుట్టాయిగూడెం గ్రామనికి చెందినా సునార్కని అంకులు(70) అనే వృద్ధుడు తీవ్ర ఎండలతో వడదెబ్బుకు గురై మృతి చెందినారు.కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం గురువారం ఎండ తివ్రత ఎక్కువగా ఉండటంతో సృహకొల్పోయి ప్రాణలు విడిచారని తెలిపారు.

## దత్త భక్తుల ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

*కేసముద్రం, మే 3, ప్రభాతవార్త*



దత్త హ్యూమన్ సర్వీసెస్ వాలంటీర్, దత్త భక్తుల సంయుక్త ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీ సెంటర్‌లో శుక్రవారం చలివేంద్రం ఏర్పాటు చేసారు. బాటసారులకు చల్లటి మజ్జిగ అందించి చలివేంద్రాన్ని లాంఛనంగా ప్రారంభించారు. వేసవిలో మండుటెండల ధృష్ట్యా తమ సేవా కార్యక్రమాలలో భాగంగా చలి వేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజ్జాల ప్రభాకర్, తేరాల సమ్మయ్య, మంచన శంకర్‌రావు, లింకలపల్లి నాగేశ్వర్‌రావు, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, లింగమూర్తి, ఉప్పుల ఏకాంతం, కృష్ణమూర్తి, శంకర్, వంశీ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ నగర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ మృతి

### సంతాపం వ్యక్తం చేసిన మాజీ సర్పంచ్ రమా రమేశ్

*వెంకటాపూర్, మే 3, ప్రభాతవార్త :*

వెంకటాపూర్ మండలంలోని జవహర్ నగర్ మాజీ సర్పంచ్ చాతరాజు శ్రీనివాస్ (58) అనా రోగ్యంతో గురువారం సాయం త్రం హైదరాబాద్‌లోని ఓ ఆస ుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మంచి వ్యక్తిత్వం కలిగిన శ్రీనివాస్ సర్పంచ్‌గా గ్రామ ాభి వృద్ధికి ఎంతగానో సేవ చేశాడు. ఆయన మృతితో ఆ గ్రామంలో విషాద చాయలు నెలకొన్నాయి. ఆయన మృతి పట్ల గ్రామ మాజీ సర్పంచ్ శనిగరపు రమా రమేశ్ లు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.



# వేసవిలో విద్యుత్ వినియోగదారులకు నిరంతర విద్యుత్ సరఫరా

**-విద్యుత్ సిబ్బంది పనుల విషయంలో సేఫ్టీ జాగ్రత్తలు తీసుకోవాలి**

**-ప్రమాదాలపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలి**

**-సబ్‌స్టేషన్ ను తనిఖీ చేసిన విద్యుత్ ఉన్నతాధికారులు**

*మహాముత్తారం, మే 3, ప్రభాతవార్త*

వేసవిలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా వినియోగదారులకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని 33/11 కేవీ మహాముత్తారం సబ్‌స్టేషన్ నీ నోడల్ ఆఫీసర్ బి.బీకాం సింగ్ జీఎం కమర్షియల్ మరియు భూపాలపల్లి జిల్లా సూపరింటెండ్ ఇంజనీర్ బి.మల్చూర్ నాయక్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా 5 ఎంవిఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ ఓవర్ లోడ్ అయితే దీనికోసం అదనంగా ఇక్కడ మరో 5ఎంవీఏ పవర్ ట్రాన్స్ఫార్మర్‌ను మంజూరు చేసినట్టుగా తెలిపారు. దీని యొక్క పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. దానితోపాటు మరోక ఎల్.వి మరియు రెండు



ఫీడర్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని పవర్ ట్రాన్స్ఫార్మర్ భవిష్యత్తులో కాలిపోకుండా ఉండడం కోసం డబుల్ ఎర్తింగ్ చేయాలని తెలిపారు. అదనపు 5ఎంవీఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ పెట్టేవరకు వినియోగదారులకు ఎటువంటి సమస్య రాకుండా తాత్కాలికంగా కొంత లోడును 33/11 కాటారం సబ్‌స్టేషన్ నుండి సరఫరా చేయడం జరుగుతుంది అని తెలిపారు. ఈ సబ్‌స్టేషన్ కింద ఉన్న నిమ్మగూడెం, యామన్‌పల్లి, మాదారం మరియు కొర్లకుంట గ్రామాలలో వదులుగా ఉన్న లైన్లలో 137 మిడిల్ పోల్స్ వేశారు. 184 పాడైపోయిన పోల్స్ ని మార్చారు. 9.2 కె ఎం పాడైపోయిన పాత కండక్టర్ ని తీసివేసి కొత్త కండక్టర్ వేశారు. వినియోగదారులకు ఓవర్ లోడ్ సమస్య రాకుండా గ్రామంలో మూడు 15కెవి ఏ ట్రాన్స్ఫార్మర్లను, ఒకటి 100 మరియు ఒకటి 63కెవి ఏ ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేశారు. మిగిలిన పనులను కూడా ఈ నెల రోజులలో పూర్తి చేయాలని తెలిపారు. దీనివలన వినియోగదారులకు విద్యుత్ అంతరాయం తగ్గుతుందని తెలిపారు. దీనివలన వినియోగ దారులకు విద్యుత్ అంతరాయం తగ్గుతుందని తెలిపారు. అదేవిధంగా ములుగుపల్లి లో పాడైపోయిన 9.2కె కేబులను వెంటనే మార్చాలన్నారు. విద్యుత్ భద్రత వారోత్సవాలు గురించి మాట్లాడుతూ...విద్యుతల్ సిబ్బంది వారు పనిచేసేటప్పుడు ఖచ్చితంగా సేఫ్టీ జాగ్రత్తలు తీసుకోవాలని, అదేవిధంగా వినియోగదారులకు విద్యుత్ వాడకము మరియు ప్రమాదాలపై అవగాహన ఏర్పడేలా కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. విద్యుత్ సంస్థని ప్రమాద రహిత సంస్థగా మార్చాలని కోరారు. అలాగే విద్యుత్తు లైన్లో కంట్రోల్ ఏబిస్విచ్ లు ఏర్పాటు చేయాలని, వాటి వల్ల లైన్లో ఏమైనా బ్రేక్ డౌన్ జరిగినప్పుడు త్వరగా గుర్తించడమే కాకుండా వినియోగదారులకు తక్కువ సమయంలో విద్యుత్ ను పునరుద్దరించవచ్చునని తెలియజేశారు. సమస్త విద్యుత్ సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంది వినియోగదారులకు నిరంతర సేవలు అందించాలని ఎట్టి పరిస్థితుల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం రాకుండా చూడాలని ఆదేశించారు.. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డివిజన్ ఇంజనీరింగ్ డి. నాగరాజు, ఏడిఈడి. నాగరాజు, కె. పవన్ కుమార్ మరియు ఏఈ డి. శ్రీనివాస్, వి. కొమురయ్య, ఇతర విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికుడు అనుమానాస్పద మృతి....?

*భూపాలపల్లి రూరల్, మే 3, ప్రభాతవార్త*



భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని జంగేడు గ్రామానికి చెందిన తరాల సురేష్ (31) అనే సింగరేణి కార్మికుడు భూపాలపల్లి రూరల్ గ్రామమైన గొల్ల బుద్దారం లో అనుమానాస్పదంగా మృతి చెందాడు. అతని మృతి పై కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వంద పడకల ఆసుపత్రికి తరలించి భూపాలపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నారు.

## ప్రతి ఒక్కరు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

**-ఫ్లాగ్ మార్చ్ లో సిఐ రాజేశ్వరరావు, ఎస్ఐ భవాని సేన్**

*కాళేశ్వరం, మే 3, ప్రభాతవార్త*

మహదేవపూర్ మండలం కాళేశ్వరం 13న జరుగుతున్న లోక్ సభ ఎన్నికల దృష్ట్యా ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకునేలా, వారిలో విశ్వాసాన్ని పెంపొందించే చర్యలో భాగంగా శుక్రవారం సాయంత్రం మహాదేవపూర్ సిఐ రాజేశ్వరరావు ఆధ్వర్యంలో కాళేశ్వరం ఎస్సై భవాని సేన్ సీఆర్పీఎఫ్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు స్థానిక శ్రీపాద విగ్రహం దగ్గర నుండి పురవీధులగుండా కవాత్ నిర్వహించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని మహాదేవపూర్ సిఐ రాజేశ్వరరావు, కాళేశ్వరం ఎస్సై భవాని సేన్ అన్నారు. ఇప్పుడు జరగబోయే ఎన్నికల నేపథ్యంలో గొడవలు, ఘర్షణలకు పాల్పడితే జీవితకాలం బైండోవర్ల పాలవుతారని అన్నారు.




## అధిక దిగుబడి కోసం రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలి

**-భూసార నిపుణులు**

*ఎల్కతుర్తి ప్రభాతవార్త:*



ఎల్కతుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామంలో డబ్ల్యూడబ్ల్యూఎఫ్ ఇండియా(బీసీఐ) ఆధ్వర్యంలో ఉత్తమ పత్తి యాజమాన్య నవక్రాంతి పథకంలో భాగంగా కేశవపూర్‌లో రైతు ఉత్పత్తిదారుల సంస్థ వారి ఆధ్వర్యంలో భూసార పరీక్షలు నిర్వహించడం జరిగిందని నిపుణులు తెలిపారు. రైతులు వెంటనే భూసార పరీక్షలు నిర్వహించుకొని నేల ఆరోగ్యస్థితి తెలుసుకోవడం కోసం, నేలలో ఉన్న నత్రజని, ఫాస్పరస్, పొటాషియం వంటి స్థూల పోషకాల సామర్థ్యం తెలుసుకొని వాటి ఫలితాలు పొందాలని శాస్త్రవేత్తలు బీసీఐ క్షేత్ర సిబ్బంది రఘు, మౌనిక, లత తెలిపారు. ఇన్చార్జి వంగ రఘు మాట్లాడుతూ.. రైతులు మోతాదులో పద్దతులు పాటిస్తూ ఎరువులు వాడుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ గ్రామ రైతులు 50 మంది వరకు పాల్గొని భూసార పరీక్షలు చేసుకున్నట్లు వారు తెలిపారు.

## డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేయాలి

**ఏబిఎస్ఎఫ్ డిమాండ్**

*నర్సంపేట, ప్రభాతవార్త :*

కాకతీయ యూనివర్సిటీ డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేయాలని ఏబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల సురేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన నర్సంపేటలో మాట్లాడుతూ కేయూ పరిధిలోని డిగ్రీ 2,4,6 సెమిస్టర్ పరీక్షలు ఈ నెల 6 నుంచి 16వ తేదీ వరకు నిర్వహించనున్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎండ మండిపోతున్న దృష్ట్యా ఉస్మానియా యూనివర్సిటీ అన్ని సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేశారని, అదే విధంగా కేయూ పరిధిలో పరీక్షలు వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. కాకతీయ యూనివర్సిటీ వీసీ పరీక్షలు వాయిదా వేసి విద్యార్థులను ఎండ తీవ్రత నుంచి కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్, వినయ్, రాజు, రఘు, రమేష్, ఉదయ్, కార్తిక్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## సప్లిమెంటర్ ర్యాండమైజేష్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు ఈవియంల కేటాయింపు

**-జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



సప్లిమెంటర్ ర్యాండమేజేష్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు ఈవియంల కేటాయించినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఎన్నికల సంఘం నిబంధనలు మేరకు ఈవియంలు కేటాయింపు. ప్రక్రియకు సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 వరంగల్ ఎస్సి పార్లమెంట్ స్థానానికి 42 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున మూడు బ్యాలెట్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా పరిధిలోని 317 పోలింగ్ కేంద్రాలకు 127 శాతంలో ఈవియంలు కేటాయిస్తున్నట్లు తెలిపారు. సప్లిమెంటని ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు ఈఈవిఎంలు కేటాయింపు జాబితాను సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా ఎన్నికల అధికారి ధృవీకరణ చేసిన ప్రతులను రాజకీయ పార్టీల అభ్యర్థులకు అందజేసినట్లు తెలిపారు. 4వ తేది నుండి 5వ తేది వరకు జరుగుతున్న హెూం ఓటింగ్ నిర్వహిస్తున్నమని, అలాగే 5నుండి 8వ తేది వరకు ఎన్నికల విధులు నిర్వహించు సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కు వినియోగించుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. పటిష్ట బందోబస్తు, వీడియో గ్రఫీ మధ్య రహస్యంగా ఓటు హక్కు వినియోగానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన సూచించారు. హోమ్ ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగపు సమాచారాన్ని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సమాచారం అందించినట్లు ఆయన పేర్కొన్నారు.

## జామా మస్జీద్ సదర్ గా సయ్యద్ సమద్

*కాళేశ్వరం, మే 3, ప్రభాతవార్త*

మహదేవపూర్ మండలం కాళేశ్వరం శుక్రవారం రోజున జామ మస్జీద్ లో ముస్లీంలు మత పెద్దల సమక్షంలో జామ మస్జీద్ సదర్ గా సయ్యద్ సమద్, నాయబ్ సదర్ షేక్ జానీ, కోశాధికారి సయ్యద్ ఖాజాపాష లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా మహమ్మద్ దీన్ మహమ్మద్ హాజ్ బాబా, సయ్యద్ పాష, సయ్యద్ వాజీద్, మహమ్మద్ నెలియాజ్, షేక్ దీన్ మహమ్మద్, రయన్ ఖాన్ ఎన్నుకున్నారు. ఎన్నికైనటువంటి సదర్ నాయబ్ సదర్ లు మాట్లాడుతూ కాళేశ్వరం లోని జామ మస్జీద్ ను మరింత అభివృద్ధి చేసే దిశగా ప్రయత్నం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ షకీల్, సయ్యద్ మసూద్, నబి, తదితరులు పాల్గొన్నారు.



# విజయవంతంగా ముగిసిన ఉచిత వైద్య శిబిరాలు: కార్పొరేటర్ దామోదర్ యాదవ్

**- వైద్యసేవందించి ప్రజల మన్ననలను పొందిన సంరక్ష హాస్పిటల్**

**- 23 ప్రాంతాల్లో 23 ఉచిత డయాబెటిక్ శిబిరాలు**

**- ఉమ్మడి వరంగల్ ప్రజలకు మరిన్ని సేవలు అధిస్తాం**

**- సంరక్ష హాస్పిటల్ వైస్ చైర్మన్ డా.కాసర్ల తిరుపతి రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ డా. దిడ్డి శ్రవణ్ కుమార్, మెడికల్ డైరెక్టర్ డా॥ అజిత్ మహమ్మద్**

*వరంగల్ కలెక్టరేట్, మే 3, ప్రభాతవార్త:*

వరంగల్ నగర ప్రజలకు సంరక్ష సూపర్ స్పెషాలిటీ యాజమాన్యం అందిస్తున్న ఉచిత వైద్య సేవలు మారువలేనివని కార్పొరేటర్ దామోదర్ యాదవ్, నళిగంటి రత్నమాల, మండల పరిశురాములు అన్నారు. సంరక్ష హాస్పిటల్ వారు వరంగల్ నగర ప్రజల ఆరోగ్యం పై శ్రద్ద చూపి 23 ప్రాంతాల్లో 23 ఉచిత డయాబెటిక్ శిబిరాలు నిర్వహించడం ఇచ్చినందుకు వారిని అభినందిస్తున్నామని అన్నారు. శుక్రవారం 23వ ఉచిత డయాబెటిక్ స్క్రీనింగ్ శిబిరం ఖిలా వరంగల్ పడమర కోటలోని తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర చివరి రోజు ఉచిత డయాబెటిక్ శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా స్థానిక కార్పొరేటర్ దామోదర్ యాదవ్, నళిగంటి రత్నమాల, మండల



పరిశురాములు పాల్గొన్నారు. అనంతరం ఉచిత వైద్య శిబిరంలో ముఖ్య అతిథులు కూడా ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఈ రోజు ఉచిత వైద్య శిబిరం చివరి రోజు కావడంతో మొదటి విడుతలో 23 ప్రాంతాల్లో 23 ఉచిత డయాబెటిక్ స్క్రీనింగ్ క్యాంపులు విజయవంతంగా ముగిసినవి. ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజల వవద్దకు మరిన్ని వైద్య సేవలు అందిస్తామని, ఉన్నత ప్రమాణాలతో అందరికి అందుబాటులో అత్యాధునిక వైద్య సేవలు అందిస్తామని సంరక్ష హాస్పిటల్ వైస్ చైర్మన్ డాక్టర్ దిడ్డి శ్రవణ్ కుమార్, మెడికల్ డైరెక్టర్ ప్రముఖ డయాబెటిస్ స్పెషలిస్ట్ సీనియర్ ఫిజిసియన్ డాక్టర్ అజిత్ మహమ్మద్ డైరెక్టర్ డాక్టర్ పోలా నటరాజ్ తెలిపారు. అనంతరం ముఖ్య అతిధులు మాట్లాడుతూ..సంరక్ష హాస్పిటల్ ఉచిత వైద్య సేవలు ఆరోగ్యశ్రీ వైద్య సేవలు, హాస్పిటల్ వైద్య సేవలు బాగున్నాయని స్థానిక కార్పొరేటర్ దామోదర్ యాదవ్, అతిధిలు నలిగంటి రత్నమాల, మండల పరుశరాములు తెలిపారు. గత నెలన్నర రోజులలో మొదటి విడతగా 23 ఉచిత క్యాంపులు నిర్వహించడం చాలా సంతోషంగా వుందని హాస్పిటల్ యాజమాన్యం తెలిపారు. అనంతరం ప్రజలు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్న వారికి ప్రముఖ డయాబెటిస్ స్పె షలిస్ట్ సీనియర్ ఫిజిషియన్ డాక్టర్ అజిత్ మహమ్మద్ వైద్య పరీక్షలు నిర్వహించి మాట్లాడుతూ...సమ సమాజంలో ఆరోగ్యవంతమైన జీవనం కొనసాగించాలని, ఎవరు కూడా షుగర్ వ్యాధిన పడకుండా తగు జాగ్రత్తలు వహించి వ్యాధిన పడకుండా తగు జాగ్రత్తలు వహించి ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. మారుతున్న కాలాన్ని కనుగుణంగా ఆహారపు అలవాట్లు కూడా మారుతున్నాయని, ఆ ఆహారపు అలబాట్ల వల్ల తీసుకునే ఆహారం వల్ల చాలామంది షుగర్ వ్యాధి బారిన పుడుతున్నారని సూచించారు. అదేవిధంగా రోజువారీగా తీసుకునే ఆహారం అనంతరం వ్యాయామాలు యోగాలు చేయకపోవడంతో మన శరీరంలోని కొద్ది కొద్దిగా దెబ్బతింటాయని, అలా షుగర్ వ్యాధిన పడే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయని అందుకు ప్రతి ఒక్కరూ ఆహారపు అలవాట్లను మార్చుకొని ప్రతిరోజు వ్యాయామం యోగా లాంటి చేయాలని తెలిపారు. ప్రతిరోజు నాణ్యతతో కూడిన ఆహారం తీసుకొని వైద్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు. చివరిరోజు కావడంతో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారని తెలిపారు. ఈ క్యాంప్‌లో 136 మందికి ఉచితంగా రక్త పరీక్షలు వైద్య సేవలందించారు. అందులో 35 మందికి మధుమేహం, రక్తపోటును గుర్తించి వారికి హాస్పిటల్ యాజమాన్యం ఆధ్వర్యంలో ఉచితంగా మందులు కూడా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంరక్ష హాస్పిటల్ సిబ్బంది రవి కిరణ్, సురేష్, సృజన్, సారిక, రమాదేవి, సుమలత, స్వర్ణలత, రాజకుమార్, అశోక్, రాజు, రమేష్‌తోపాటు స్థానికులు గూడూరు దయాకర్, సారంగపాణి, శ్రీనివాస్, భవాని తదితరులు పాల్గొని వైద్య శిబిరంలో సేవలందించారు.

# ఉద్యమ నేతలకు రాజకీయంగా అవకాశం ఇవ్వాలి

**ఇకనైనా ఉద్యమకారులను గుర్తించాలి**

**మాజీ సిఎంకు అర్హత పత్రం అందజేసిన ఉద్యమ నేత నీలం రాజ్‌కిశోర్**

*పోచమ్మ మైదాన్, మే 03 ప్రభాతవార్త*



తెలంగాణ ఉద్యమం తర్వాత రాజకీయ పార్టీగా ఆవిర్భవించిన టిఆర్ఎస్ పార్టీలో ఉద్యమంలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమ నేతలకు, ఉద్యమ కారులకు సరైన గౌరవం దక్కడం లేదన్న విమర్శలు నేటికీ ఉన్నాయి. అంతేకాకుండా రాజకీయంగా వారికి ఎటువంటి పదవులు దక్కడం లేదనేది వారి వాదన ఈ క్రమంలోనే తెలంగాణ ఉద్యమంలో తన విద్యార్థి దశ నుంచి ఉద్యమంలో పాల్గొన్న ఓరుగల్లు ఉద్యమ నేత నీలం రాజ్‌కిశోర్ 2001 నుంచి పార్టీలో పని చేస్తున్నా ఇప్పటి వరకు బిఆర్ఎస్ పార్టీలో ఏ అవకాశం రాలేదని స్థానిక నాయకులు కూడా అవకాశం ఇప్పించేందుకు ఎటువంటి చొరవ చూపకపోవడంతో ఇటీవల మాజీ సిఎం కేసిఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి తన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో తాను విద్యార్థి నాయకుడిగా, ఉద్యమ కారుడిగా క్రియాశీలక పోరాటాల చరిత్ర ఉందన్నారు. మిలియన్ మార్చ్, మహబూబాబాద్ కాలునపలు, రాయినిగడూఎం సాగరహారం, లాంటి మచ్చుతునకులుగా చెప్పారు. ప్రస్తుతం బిఆర్ఎస్ తరుపున తాను ప్రతి ఎన్నికల్లో ఎంతో నిస్వార్థంగా పని చేశానని చెప్పారు. ఇప్పటి వరకు ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ల స్థానాన్ని 2007 నుంచఇ మొన్నటి వరకు ఓసి సామాజిక వర్గానికే కేటాయించారని ఈ సారి మాత్రం బిసి బిడ్డకు విద్యార్థి ఉద్యమకారుడిని ఆయన నాకు అవకాశం ఇవ్వాలని కోరారు. తనకు టిక్కెట్ ఇస్తే ఉద్యమకారులకు విద్యార్థి నాయకులకు పార్టీలో ఎప్పటికైనా సముచిత స్థానం దక్కుతుందని భరోసా కల్పించినట్టు అవుతుందని తెలంగాణ ఉద్యమం మొదటి నుంచి టిఆర్ఎస్‌లో ఉండి ఉద్యమంలో చురుగ్గా పాల్గొని పూర్తి అర్హత కలవాడిని కాబట్టి తనక ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వాలని కోరుకున్నట్టు తెలిపారు.

# మండల పరిషత్ సమావేశం

*మణుగూరు, ప్రభాతవార్త, మే 3 :*



మణు గూరు మండల ప్రజాప రిషత్ కార్యాల యంలో ప్రజా పరిష త్ సమావే శాన్ని శుక్రవారం నిర్వహించారు. తొలుత ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన పగిడేరు ఎంపీటీసీ సభ్యురాలు కుంజా కృష్ణకుమారికి సంతాపం తెలిపి మౌనం పాటించారు. అనంతరం పార్లమెంటు ఎన్నికల కోడ్ ఉన్నందున పలు శాఖలకు సంబంధించి చర్చ జరగకుండానే వాయిదా పడ్డట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు సమిష్టిగా కృషి చేయాలి

*ధర్మపురి,ప్రభాతవార్త :*

రానున్న పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కోసం సంబంధిత అధికారులు,సిబ్బంది సమిష్టిగా కృషి చేయాలని పార్లమెంట్ అదనపు ఎన్నికల అధికారి దివాకర్ అన్నారు.ధర్మపురి మండల కేంద్రంలో శుక్రవారం పివోలకు,ఎపివోలకు ఈవిఎంలపై శిక్షణ తరగతులను నిర్వహించారు.అదనపు ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో 475 మంది పివోలకు,ఎపిఓలకు శిక్షణ తరగతులు నిర్వహించారు.పోలింగ్ కేంద్రాలలో బ్యాలెట్ కంట్రోల్ యూనిట్లను,వివి ప్యాట్లను అమర్చడం,మార్చడం మాక్ పోలింగ్‌తోపాటు తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ కృష్ణ చైతన్య తోపాటు వివిధ మండలాల తహాశీల్దార్లు ,మాస్టర్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.




# శ్రీ గోవిందరాజస్వామి ఆలయ హుండి లెక్కింపు

**పాల్గొన్న ఆలయ ఈఓ, కార్పొరేటర్ ముదిరాజ్ పెద్దలు**

*పోచమ్మ మైదాన్, మే 03 ప్రభాతవార్త*



వరంగ్ నగరంలోని ప్రముఖ ప్రసిద్ధిగాంచిన శ్రీగోవిందరాజ స్వామి దేవస్థానం హుండి లెక్కింపు కార్యక్రమం శుక్రవారం గుట్టమెట్ల ప్రాంగణం వద్ద శ్రీకాలభైరవ ఆలయంలో జరిగింది. ఈవో రత్నాకర్ రెడ్డి, పాలకవర్గం, అభివృద్ధి కమిటీ, స్థానిక కార్పొరేటర్, ముదిరాజ్ పెద్దల సమక్షంలో ఈ లెక్కింపు నిర్వహించారు. మొత్తం రూ. 1,10,444 హుండి ద్వారా సమకూరిందని, అర్చన టిక్కెట్ల ద్వారా 62,250, పులిహోర, లడ్డు అమ్మకాలపై 15,000లు సమకూరాయని ఈఓ వెల్లడించారు. స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్ మాట్లాడుతూ స్వామివారి సేవలో సేవలందించిన స్థానిక ముదిరాజ్ పెద్దలకు చింతాకుల సునీల్ సారద్యంలోని రథసారథులకు, ఆలయ బృందానికి, అర్చకులకు, మహిళలకు ధన్యవాదాలు తెలిపారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖమంత్రి కొండా సురేఖమ్మ చొరవతో గోవిందరాజు గుట్ల ఆలయం మరింత అభివృద్ధి చెందుతుందని ఆకాక్షించారు. ఈకార్యక్రమంలో అర్చకులు వేణుస్వామి, గోవిందుస్వామి, హేమంత్ స్వామి, కాంతి స్వామి, రాము, ముదిరాజ్ పెద్దలు, చింతాకుల సునీల్, పర్ష శ్రీనివాస్, నరహరి, సత్యం, రాజేందర్ మహేష్, పులి అనిల్‌కుమార్, వంశీ, గోపి, శివ, సురేష్, రాజీ, ధనలక్ష్మి, అరుణ, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి పోలింగ్ ప్రారంభం

*కరకగూడెం,ప్రభాతవార్త:*

ఈ నెల 13వ తేదీన జరగనున్న పార్లమెంటు ఎన్నికల సందర్భంగా శుక్రవారం నుండి ఇంటింటి ఓటు ప్రక్రియ ప్రారంభమైంది..కరకగూడెం మండలం తుమ్మలగూడెం తధితర గ్రామల్లో 85 ఏళ్లు పైబడిన వారి ఇళ్లకు ఎన్నికల అధికారులు వెళ్లి 15 మందితో ఓటు వేయించారు.వాస్తవ ఓటింగ్ మే 13న ప్రారంభం కానుండగా,సీనియర్ సిటిజెన్స్, దివ్యాంగులకు,85 ఏళ్లు పైబడిన వారు.పోలింగ్ కేంద్రాలకు వెళ్లలేని వారికి ఎన్నికల సంఘం ఇంటి నుంచే ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కల్పించారు.ఈ ఆప్షన్ ను ఎంచుకున్నవారికి అధికారులు ఇంటివద్దకే వెళ్లి బ్యాలట్ పేపర్లును అందజేసి.వారు తమకు ఇష్టమైన పార్టీ అభ్యర్థికి ఓటువేసిన తరువాత అధికారులు బ్యాలెట్ బాక్సులో వేస్తున్నారు.ఈ కార్యక్రమంలో మండల తహాశీల్దార్ కె నాగప్రసాద్. ఉపాధ్యాయులు,మండల ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల శ్రేయస్సే ఐఎన్‌టీయూసీ లక్ష్యం

**-ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీ.త్యాగరాజన్**

*మణుగూరు, ప్రభాతవార్త, మే 3 :*

సింగరేణి కార్మికుల శ్రేయస్సే ఐఎన్‌టీయూసీ లక్ష్యం అని ఆ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీ.త్యాగరాజన్ అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఏరియాలో ఐఎన్‌టీయూసీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో జెండా ఆవిష్కరించి మాట్లాడారు. దేశంలోనే అత్యంత ఎక్కువ సభ్యత్వం కలిగిన యూనియన్ ఐఎన్‌టీయూసీ అన్నారు. అన్ని రకాలుగా కార్మికుల హక్కుల కోసం పోరాడుతుందని, భవిష్యత్తులో ఐఎన్‌టీయూసీకి ఇంకా ప్రాధాన్యత పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఏరియా వైస్ ప్రసిడెంట్ వి.కృష్ణంరాజు, గట్టయ్యయాదవ్, జయరాజు, శ్రీనివాస్, సంతోష్, చరణ్, రామారావు, రాము, కిరణ్, రామకృష్ణ, రాందాసు, చేతన్, సురేష్, మల్లిఖార్జున్, దశరథ్, మల్లేష్, శివ, జయరాం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినిలకు ఇబ్బందులు కలుగకుండా అన్ని సౌకర్యాలు సమకూరేలా చర్యలు చేపట్టాలి

### ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్

**భద్రాచలం, ప్రభాతవార్త :**

గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుపబడుతున్న ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు తిరిగి పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి విద్యార్థినిలకు ఇబ్బందులు కలుగకుండా అన్ని సౌకర్యాలు సమకూరేలా చర్యలు చేపట్టాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ అన్నారు. శుక్రవారం బూర్గంపహాడ్ మండలంలో ఎస్‌టీజీహెచ్ ఆశ్రమ పాఠశాల, వసతి గృహాన్ని ఆయన పరిశీలించారు. పాఠశాలల్లోని తరగతి గదులలో ఏర్పాటు చేసిన ఫ్యాన్, ట్యూబ్ లైట్లను విద్యార్థులకు సమకూర్చిన మంచాలను, అలాగే పాఠశాలలో డార్మెటరి, డైనింగ్ హాల్, పాఠశాల ఆవరణ, టాయిలెట్స్‌లు, బాత్రూంలను, పాఠశాల సీలింగ్‌ను ఆయన పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ .. పాఠశాలలు ప్రారంభించే నాటికి అనగా జూన్ 12 కంటే వారం రోజుల ముందే పాఠశాలలో ఏదైనా మరమ్మత్తులు ఉంటే వెంటనే పనులను ప్రారంభించాలని, విద్యార్థులు వేసవి సెలవులలో వారి ఊర్లకు వెళ్లి అక్కడ వాతావరణానికి అలవాటు పడిపోయి తిరిగి పాఠశాలలు తెరవగానే పాఠశాలలకు వచ్చే నాటిని ప్రతి ఆశ్రమ పాఠశాల, వసతి గృహాలు సర్వ సుందరంగా తీర్చిదిద్దాలని పిల్లలకు ఇంటిని మరిపించేలా ఏర్పాటు చేయాలని, విద్యార్థినిలు కింద పడుకోకుండా అందరికి మంచాలు సమకూర్చాలని, అదేవిధంగా టాయిలెట్లు, బాత్రూంలు, మైనర్ రిపేర్లు చేయించి శుభ్రంగా ఉండేలా చూడాలని, విద్యార్థులకు మంచినీరు అందించడానికి బోర్లుగాని, మంచినీటి పంపులు కానీ, రిపేర్లు ఉంటే త్వరిత గతిన చేయించాలని, పిల్లలు భోజనాలు చేసిన తరువాత ప్లేట్లు కడుక్కోవడానికి ఏర్పాటు చేసిన ట్యాంకును పరిశీలించి, ట్యాంకు చుట్టూ మురికి నీరు లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండాలని, అలాగే పాఠశాలల్లో విద్యార్థినిలకు సమకూర్చిన డబుల్‌కాట్ మంచాలు కట్ చేయించి ప్రతి విద్యార్థి మంచాల మీదే పడుకునేలా ఏర్పాట్లు చేయాలని, స్పెషల్ ఆఫీసర్ అయిన డీటీఆర్‌వోఎఫ్‌ఆర్ శ్రీనివాస్‌కు ఆదేశించారు. అలాగే పాఠశాల ప్రహరీ గోడ, పాఠశాల తరగతి గదులలో తప్పనిసరిగా వైట్‌వాష్ చేయించాలని, ప్రతి తరగతి గదిలో తప్పనిసరిగా ట్యూబ్‌లైట్లు, ఫ్యాన్‌లు అమర్చాలని, నాలుగు బెడ్లకు కలిపి తప్పనిసరిగా ఫ్యాన్‌ల సౌకర్యం కల్పించాలని అన్నారు. పాఠశాల ఆవరణ చుట్టూ సైడ్ కాలువలు ఏమైనా ఉంటే రిపేర్లు చేయించాలని, మురికి నీరు ఆగకుండా బయటకు పోయే ఏర్పాట్లు చేయాలని ఆయన అన్నారు. ప్రస్తుతం వేసవిలో పాఠశాలలకు సెలవులు ఉన్నందున, పాఠశాలలు అపరిశుభ్రంగా ఉంచకుండా ప్రతి రోజు శుభ్రం చేయించాలని, అందుకు తప్పనిసరిగా సిబ్బందిని ఏర్పాటు చేయాలని అన్నారు. పాఠశాలకు సంబంధించిన మైనర్ రిపేర్లు మాత్రం పనులు ప్రారంభించాలని, పనులను హెచ్‌ఎం స్థానికంగా ఉండి నాసిరకంగా పనులు కాకుండా నాణ్యతగా ఉండేటట్లు చేయించుకోవాలని అన్నారు. అనంతరం పాఠశాల ఆవరణం ముందు ఖాళీగా ఉన్న ప్రదేశంలో స్టాఫ్ కొరకు రెస్ట్‌రూం నిర్మాణం కొరకు ప్రతిపాదనలు తయారు చేయాలని స్పెషల్ ఆఫీసర్‌కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల, వసతి గృహం హెచ్.ఎం.పద్మావతి, ఉపాధ్యాయుడు రమేష్, తదితరులు పాల్గొన్నారు.





## 85 సంవత్సరాల పైబడిన వారి కోసం హోమ్ ఓటింగ్ ప్రారంభం

### హోం ఓటింగ్ ప్రక్రియను ఆకస్మిక తనిఖీ చేసిన రిటర్నింగ్ అధికారి

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్రం ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు 16 –మహబూబాబాద్ (ఎస్టీ) పీసీ పరిధిలోని 110 –పినపాక (ఎస్టీ) అసెంబ్లీ సెగ్మెంట్లో దివ్యాంగులు, 85 సంవత్సరాల పైబడిన వారి కోసం హోమ్ ఓటింగ్ సంబంధిత అధికారులు ప్రారంభించడం జరిగిందని 110 –పినపాక (ఎస్టీ) అసెంబ్లీ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ అన్నారు. శుక్రవారం బూర్గంపహాడ్ మండలంలోని సోంపల్లి, రెడ్డిపాలెం గ్రామాలలో తహసిల్దార్ ఆర్ఐ, ఓటింగ్ బృందాలతో హోమ్ ఓటింగ్ నిర్వహణ ప్రారంభమైన హోం ఓటింగ్ ప్రక్రియను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. పార్లమెంట్ ఎన్నికలు –2024లో భాగంగా ఎన్నికల సంఘం, ప్రధాన ఎన్నికల అధికారి తెలంగాణ ఆదేశానుసారం పినపాక అసెంబ్లీ సెగ్మెంట్‌లోని ఏడు మండలాల్లో 45 మంది 80 సంవత్సరాల పైబడిన వారు 78 మంది దివ్యాంగులు హోం ఓటింగ్ కొరకు ధరఖాస్తు చేసుకున్నారని ఆయన అన్నారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు, రూట్ మ్యాప్‌లు జారీ చేయడం జరిగిందని, అట్టి రూట్ మ్యాప్‌లు పోలింగ్ సిబ్బంది, ఓటింగ్‌లో పాల్గొనే ఓటర్ల వివరాలు సంబంధిత పార్టీలు పోటీ చేసే అభ్యర్థులకు తెలియజేయడం జరిగిందని అన్నారు. హోమ్ వోటింగ్ ప్రక్రియ నిబంధనల ప్రకారం 8 మే నాటికి పూర్తి చేయాలని, హోం ఓటింగ్ పోస్టల్ బ్యాలెట్, ఓట్ల వివరాలు, పోటీలో ఉన్న అభ్యర్థులకు తెలియజేసి వయోవృద్ధులు ,దివ్యాంగుల ఇండ్లకు వెళ్ళి కుటుంబసభ్యుల సమక్షంలో తప్పనిసరిగా హోమ్ ఓటింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. హోమ్ ఓటింగ్ ప్రక్రియకు నియమించబడ్డ సిబ్బంది తప్పనిసరిగా ఓటర్ జాబితాలో సంబంధిత వయో వృద్ధుల పేర్లు దివ్యాంగుల పేరు పోలింగ్ స్టేషన్ ఏ పరిధిలో ఉన్నది తప్పకుండా పరిశీలించి తరువాతనే ఆ వ్యక్తి యొక్క ఓటు నమోదు చేయాలని, ప్రతీది ఫోటో, వీడియో కవరేజీ తప్పనిసరిగా చిత్రీకరణ చేయాలని సంబంధిత తహసిల్దార్‌లు, హోమ్ ఓటింగ్ బృందాలకు ఎన్నికల నిబంధనల తెలియజేసి, ఏ గ్రామంలో వయో వృద్ధులు, దివ్యాంగులు ఉన్నారో తెలుసుకుని, తప్పనిసరి ఓటింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని, ఏ ఒక్క ఓటరును మిస్ చేయకూడదని, హోం ఓటింగ్ ప్రక్రియ విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించే సిబ్బందికి ఎన్నికల నిబంధనల ప్రకారం శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వారి యొక్క విధులు నిర్వహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ తహసిల్దార్ ముజాహిద్, ఆర్.ఐ గెజిటెడ్ అధికారులు, పీవోలు, ఓటింగ్ బృందం తదితరులు పాల్గొన్నారు.





## గొలనుకొండలో దొంగతనం

**ఆలేరు ప్రభాతవార్త:**

ఆలేరు మండలం గొలనుకొండలో గురువారం అర్ధరాత్రి దాటాక ఆలకుంట్ల నర్సయ్య ఇంట్లో దొంగతనం జరిగింది. నర్సయ్య, ఎల్లమ్మ దంపతులు గురువారం రాత్రి ఇంటి మేడపైన నిద్రపోయారు. అర్ధరాత్రి దాటాక గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళం పగులగొట్టి ఇంట్లో చొరబడ్డారు. మూడు తులాల బంగారు పుస్తెల తాడు, 50 తులాల వెండి నగలు, రూ.15 నగదు ఎత్తుకెళ్లారు. శుక్రవారం వేకువ జామున నిద్రలేచిన నర్సయ్య దంపతులు దొంగతనం జరిగినట్లు గుర్తించారు. పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటన విషయమై కేసు నమోదు చేశామని ఎస్సై జి.వెంకటశ్రీను

## మృతునికి కుటుంబానికి ఆర్థికసాయం

**మిర్యాలగూడ, మే 3 ప్రభాతవార్త**

మిర్యాలగూడ మండలం కాల్వపల్లిలో ఇటీవల మృతి చెందిన కోట సైదులు కుటుంబానికి మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులుమాదిగఅధ్వర్యంలో రూ.6వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలను అదుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జంగిలి లింగయ్యయాదవ్, ప్రతాప్‌సింగ్,వీరేపల్లి రామకృష్ణ, సైదులుయాదవ్, జంగిలి లింగయ్య, డాక్టర్‌కోట సోమయ్యతదితరులు పాల్గొన్నారు.

## యాచకులకు నిలయంగా మారిన జమలాపురం బస్టాండ్

### ఏపీ నుంచి బస్సులు ఫుల్.. తెలంగాణ నుంచి నిల్


### బస్టాండ్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ప్రయాణీకుల విజ్ఞప్తి





**(ఎర్రుపాలెం-ప్రభాతవార్త):**

తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన ఖమ్మంజిల్లా ఎర్రుపాలెం మండలం జమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం సమీపంలో 40ఏళ్ల క్రితం రెండెకరాల్లో బస్టాండ్ నిర్మాణాన్ని చేపట్టారు. ఆతర్వాత నాలుగు సంవత్సరాల వ్యవధిలోనే బస్టాండ్ నిర్మాణాన్ని పూర్తిచేశారు. గత 15సంవత్సరాల నుంచి ఈ బస్టాండ్ నిర్వహణ గురించి పట్టించుకోకపోవడంతో శిథిలావస్థకు చేరుకుంది.దీంతో ఈ బస్టాండ్ యాచకులకు నిలయంగా మారడంతోపాటు మందుబాబులకు అడ్డాగా మారింది. రెండు తెలుగు రాష్ట్రాల సరిహద్దులో ఉన్న ఈ బస్టాండ్‌కు నిత్యం ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు బస్సుల రాకపోకలు సాగేవి. ప్రస్తుతం ఈ బస్టాండ్ శిథిలావస్థకు చేరుకోవడంతో దీన్ని నిర్వహణ గురించి పట్టించుకొనే నాథుడే కరువయ్యారని ప్రయాణీకులు ఆరోపిస్తున్నారు. తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన జమలాపురం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయానికి రెండు తెలుగు రాష్ట్రాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటున్నారు. ఇంత ప్రాధాన్యత కల్గిన ఆలయ సమీపంలో నిర్మించిన ఆర్టీసీ బస్టాండ్ నిరుపయోగంగా మారింది. గతంలో ఈ బస్టాండ్‌లోకి నిత్యం బస్సులు రాకపోకలు సాగించేవి. రెండేళ్ల క్రితం ఆర్టీసీ అధికారుల కనుసన్నల్లో కొందరు బస్టాండ్‌లోని కొంత భాగాన్ని ఆక్రమించుకొని దుకాణాలు ఏర్పాటుచేసుకున్నారు. ఆర్టీసీ అధికారులు దుకాణదారుల నుంచి వేలాదిరూపాయలు వసూలు చేసి సంస్థకు కొంతమేర నగదును జమ చేసేవారనే ఆరోపణలు విన్పించాయి. దీంతో పలు పత్రికల్లో కథనాలు రావడంతో ఆర్టీసీ అధికారులు బస్టాండ్ ఆవరణంలో ఏర్పాటుచేసిన దుకాణాలను తొలగించారు. గత 15ఏళ్ల నుంచి బస్టాండ్ నిర్వహణను పట్టించుకోకపోవడంతో యాచకులకు నిలయంగా మారింది. బస్టాండ్‌లోని ఫ్లోరింగ్ పగిలిపోవడంతోపాటు శ్లాబ్ పెచ్చులూడి చువ్వలు బయటకు కన్పిస్తున్నాయి. అంతేకాకుండా బస్టాండ్ చుట్టూ ఏపుగా పిచ్చిమొక్కలు పెరగడంతో బస్టాండ్ ఆనవాళ్లే లేకుండాపోయింది. ప్రస్తుతం బస్టాండ్ శిథిలావస్థకు చేరుకోవడంతో ఏపీ నుంచి వచ్చే బస్సులు రోడ్డుపైనే నిలిపి ప్రయాణీకులను ఎక్కించుకోవాల్సిన దుస్థితి నెలకొంది. బస్టాండ్ నిరుపయోగంగా ఉండటంతో తెలంగాణ రాష్ట్రంలోని మధిర డిపోకు చెందిన బస్సులను సైతం నిలిపివేశారు. మధిర డిపో నుంచి ఒక బస్సు సర్వీస్‌ను జమలాపురం మీదుగా మైలవరం వరకు మాత్రమే నడుపుతున్నారు. ఇదిలా ఉంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గన్నవరం, తిరువూరు, ఇబ్రహీంపట్నం, విజయవాడ డిపోల నుంచి నిత్యం బస్సు సర్వీస్‌లు నడుపుతున్నారు. జమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయానికి పండుగల సమయంలో భక్తులు వేలాదిగా తరలివస్తుంటారు. ఇంత ప్రాధాన్యత కల్గిన ఈ గ్రామానికి కేవలం ఒక బస్సు సర్వీస్‌ను మాత్రమే నడుపుతున్నారని ప్రయాణీకులు, భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల జమలాపురం ఆలయాన్ని సందర్శించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆలయ అభివృద్ధికి రూ.వందకోట్లకు ప్రతిపాదనలు పంపించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇప్పటికైనా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చొరవ తీసుకొని బస్టాండ్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయించడంతోపాటు బస్సు సర్వీస్‌లను నడిపేలా చర్యలు తీసుకోవాలని భక్తులు, ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.



## తెలంగాణ రాష్ట్ర శ్రీ అయ్యప్ప స్వామి సేవార్థి ఐక్యవేదిక ఉపాధ్యక్షునిగా.. సిరిమల్లె

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర శ్రీ అయ్యప్ప స్వామి సేవార్థి ఐక్యవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి సదస్సులో, కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణానికి చెందిన అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ సిరిమల్లె జయేందర్ గురుస్వామిని, రాష్ట్ర ఐక్యవేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యాత్మిక రంగంలో గత 45సంవత్సరాలుగా జమ్మికుంట ప్రాంతానికి అనేక సామాజిక సేవలు అందిస్తూ, జమ్మికుంట పట్టణంలోనే వ్యాపార వాణిజ్య వర్గాల సహకారంతో 1994–95 సంవత్సరంలోనే రెండు కోట్ల రూపాయల ప్రజా విరాళాలతో, కరీంనగర్ ప్రాంతంలోనే అతిపెద్ద శబరిమలై ఆలయాన్ని నిర్మించిన జయేందర్ గురుస్వామి, ఇప్పటికి 36 సార్లు మాల ధరించిన సీనియర్ గురుస్వామిగా పేరుగాంచాడు. వేలాది మంది యువతను, అధ్యాత్మికంగా వారిలో చైతన్యం కల్పించి, మాలలు వేయించిన ఘనత.. జయేందర్ గురుస్వామికే దక్కుతుంది. ఇటీవలనే జమ్మికుంట అయ్యప్ప స్వామి ఆలయంలో గత మార్చి నెలలో వారం రోజుల పాటు రెండోవ పుష్కర మహా కుంభాభిషేక మహోత్సవాలను, పుష్పగిరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విద్యాశంకర భారతి, ఆగమ ప్రతిష్ట



నిపుణులు, జ్యోతిష్య శాస్త్ర నిపుణులు బ్రహ్మశ్రీ చంద్రమౌళి గురుస్వామి తనయుడు, సి వెంకటేష్ శర్మల ఆధ్వర్యంలో ఘనంగా కుంభాభిషేకాలు జరిగాయి. కరీంనగర్ జిల్లాలో గత 45 సంవత్సరాలుగా సిరిమల్లె జయేందర్ గురుస్వామి తన శిష్య బృందాలతో, ఆయన చేస్తున్న సేవలకు గత రెండు సంవత్సరాల క్రితమే.. అయ్యప్ప సేవార్థి అవార్డు బహుకరించారు. నిన్న జరిగిన రాష్ట్ర స్థాయి సదస్సులో జయేందర్ గురుస్వామి జిల్లా నుండి రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ఎన్నికావడం పట్ల హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి, హుజురాబాద్ నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఒడితల ప్రణవ్‌బాబు, సీనియర్ అయ్యప్ప గురుస్వాములు, అయిత విజయ్‌కుమార్ గురుస్వావి ఎ, ఇమ్మడి భాస్కర్ గురుస్వామి, దండ ఎల్లారెడ్డి గురుస్వామి, ముఖ్మె వీరరాజు గురుస్వామి, పి ప్రభాకర్‌రావు గురుస్వామి, ఎనిమిండ్ల రాజేంద్రప్రసాద్ గురుస్వామి, సామాల ప్రతాప్‌రెడ్డి గురుస్వామిలతో పలువురు అయ్యప్ప స్వాములు జయేందర్ స్వామి ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేసారు.

## వేసవి సెలవుల్లో తరగతులు నిర్వహిస్తే కఠిన చర్యలు

కమలాపూర్, ప్రభాత వార్త: వేసవి సెలవుల్లో జిల్లాలోని ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలల్లో తరగతులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా విద్యాధికారి తెలిపారు. జిల్లాలోని అన్ని పాఠశాలలకు జూన్ 11, 2024 తేది వరకు ప్రభుత్వ వేసవి సెలవులు, ఈ సెలవులలో ప్రైవేట్ పాఠశాలల్లో ఎలాంటి ప్రైవేట్ క్లాస్‌లు, సమ్మర్ క్యాంపులు నిర్వహించకూడదని, జీవో ఎంఎస్ నెంబర్ 1 ను అనుసరిస్తూ పాఠశాలలు అన్నింటిని వేసవి సెలవుల తదుపరి జూన్ 11, 2024 తర్వాతనే రీ ఓపెన్ చేయవలెనని, విరుద్దంగా ఏ పాఠశాలల యాజమాన్యం అయినా ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా పాఠశాలలు నడిపిన యెడల వారిపై కఠిన చర్యలు తీసుకుంటూ ఆయా పాఠశాలల గుర్తింపు రద్దు చేస్తానని డీఈవో తెలిపినట్లు ఈ విషయాన్ని కమలాపూర్ ఎంఈవో రామ్ కిషన్ రాజు వెల్లడించారు.



## ఒడితల ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన.. మాజీ సర్పంచులు

జమ్మికుంట, (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త: కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలో గత నెల రోజులుగా, బిఆర్ఎస్, బిజెపి, ఇతర రాజకీయ పార్టీలకు చెందిన అనేక మంది వివిధ స్థాయిలలోని రాజకీయ నేతలు, నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్‌బాబు నాయకత్వాన్ని బలపరుస్తూ, కుప్పలు, తెప్పలుగా కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి కండువాలు కప్పుకుంటున్నారు. అందులో భాగంగానే, గురువారం రాత్రి బిఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పి, జమ్మికుంట మండలానికి చెందిన పలు గ్రామాల మాజీ సర్పంచులు, ప్రణవ్‌బాబు చేతుల మీదుగా కాంగ్రెస్ కండువాలు కప్పుకుని, తీర్థం పుచ్చుకున్నారు. మొన్నటి వరకు బిఆర్ఎస్ పార్టీకి పట్టుకొమ్మల్లా ఉన్న గ్రామాల్లోని మాజీ సర్పంచులు, నాయకులు క్రమక్రమంగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుంటున్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో జమ్మికుంట బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, శంభునిపల్లి మాజీ సర్పంచ్ మాదిరెడ్డి వెంకట రెడ్డి, పాపక్కపల్లి మాజీ సర్పంచ్ కాట్నండి మహేందర్, తనుగుల మాజీ సర్పంచ్ చిలుముల వసంత రామస్వామి, శాయంపేట మాజీ సర్పంచ్



సుభద్ర భద్రయ్య, నాగంపేట మాజీ సర్పంచ్ చందుపట్ల స్వాతి, చిన్ని కృష్ణారెడ్డి, శంభునిపల్లి బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు సదానందం, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు మదిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, వీరితో పాటు మాదారపు లింగారావు, మాధవ రావు హస్తం గూటికి చేరగా వొడితల ప్రణవ్ బాబు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఒడితల ప్రణవ్‌బాబు మాట్లాడుతూ పార్టీకి కార్యకర్తలే.. అత్యంత ముఖ్యమని, వారి సమగ్ర అభివృద్ధి కోరకు తన వంతుగా కృషి చేస్తానని, అందరి ఆశయం, అందరి కృషి, రేపు కరీంనగర్ పార్లమెంట్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఎంపిగా గెలిపించుకోవడం కాంగ్రెస్‌పార్టీ లక్ష్యమన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలలను పర్యవేక్షించిన సెక్టోరియల్ అధికారి

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలంలోని పర్యవేక్షణలో భాగంగా శుక్రవారం అమ్మ ఆదర్శ పాఠశాలలలైనా ఎంపిపిఎస్ ఎస్‌సి కాలనీ మామిడాలపల్లి, ఉన్నత పాఠశాల మామిడాలపల్లి, ఎంపి యుపిఎస్ కిష్టంపేట, ఎంపిపిఎస్ కోర్కల్, ఎంపి యుపిఎస్ రెడ్డిపల్లి పాఠశాలలను జిల్లా సెక్టోరియల్ అధికారి ఆంజనేయులు సందర్శించి పనులను పరిశీలించినట్లు మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా అధికారి మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాలలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, గ్రామైఖ్య సంఘం అధ్యక్షురాలు కేటాయించిన పనులను ఇంజనీర్ సూచనలతో నాణ్యమైన పనులను చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివో అధ్యక్షులు రాజేశ్వరి, అనితతో పాటు ప్రధానోపాధ్యాయులు శోభారాణి, ఎల్లయ్య, శారద, రాజేశ్వరి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సిరిసేడు చెక్‌పోస్టు వద్ద తనిఖీలలో 5లక్షల 80వేల నగదు స్వాధీనం

### ఏసిపి శ్రీనివాస్‌జీ

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం ఇల్లందకుంట–సిరిసేడు చెక్‌పోస్టు వద్ద శుక్రవారం పోలీసులు జరిపిన తనిఖీలలో కమలాపూర్ మండలం, లక్ష్మీపూరం గ్రామానికి చెందిన మీసాల రవి ఎలాంటి దృవపత్రాలు లేకుండా 5లక్షల రూపాయల నగదు తీసుకెళ్తుండగా, పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మరో సంఘటనలో మొగుళ్లపల్లి మండలం గుండ్లకర్తి గ్రామానికి చెందిన లింగంపల్లి ప్రతాప్ 80వేల రూపాయల నగదును, ఎటువంటి ఆధారాలు లేకుండా తీసుకెళ్తుండడంతో ఇరువురి నుండి 5లక్షల 80వేల రూపాయల నగదును స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్‌జీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట ఎస్సై ఎస్ రాజ్‌కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇల్లందకుంట రాములోరి హుండి లెక్కింపు

### 17లక్షల 75వేల 5వందల 72 రూపాయలు

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



తెలంగాణ ప్రాంతంలో అపర అయోధ్యగా పిలువబడుతున్న కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట శ్రీ సీతరామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా, ఏప్రిల్ 15–27 వరకు జరిగిన శ్రీరామనవమి వార్షిక బ్రహోత్సవాలలో భాగంగా స్వామి వారికి, కానుకల రూపంలో సమర్పించిన సొమ్మును హుండిల నుండి బయటకు తీసి, శుక్రవారం కరీంనగర్ డివిజన్ దేవదాయ శాఖ అధికారి పి సత్యనారయణ, ఈవో సుదాకర్, ఆలయ ప్రధాన అర్చకులు శేషం రామచార్యులు, శేషం వంశీధర చార్యుల సమక్షంలో హుండిలను లెక్కించగా, స్వామి వారికి 17లక్షల 75వేల 5వందల 72 రూపాయల నగదు, 450 గ్రాముల వెండి, 13గ్రాముల బంగారం కానుకలుగా వచ్చినట్లు ఆలయ కార్య నిర్వాహణ అధికారి సుదాకర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు మడికొండ నవీన్ శర్మ, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి సేవా సమితి సభ్యులు జి రాజయ్య, కె మోహన్, వి మల్లారెడ్డి, ఎస్ ప్రవీణ్, రమేష్‌లతో పాటు భక్తమండలి మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్నారంలో ఉచిత వాలీబాల్ శిక్షణ శిబిరం

మానకొండూర్, ప్రభాతవార్త : మండల పరిధిలోని అన్నారం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేసవికాలం ఉచిత వాలీబాల్ శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుదర్శనం, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు. అన్నారం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేసవికాలం శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈనెల 31వరకు ఉచిత వాలీబాల్ శిక్షణ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తిగల బాలబాలికలు ఉచిత వాలీబాల్ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.



# హోమ్ ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పకడ్బందీగా నిర్వహించుటకు పటిష్టమైన ఏర్పాట్లు

**-4,5 తేదిలలో హోమ్ ఓటింగ్, 5 నుండి 8వ తేది వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్**

**-పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

హెూం ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అత్యంత పారదర్శకంగా, పకడ్బందిగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మండల పరిషత్ ప్రాధమికోన్నత పాఠశాలలో పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. 5వ తేది నుండి 8వ తేది వరకు జరుగనున్న పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి పాఠశాలలో ఏర్పాట్లను పరిశీలించి తగు సూచనలు చేశారు. పోస్టల్ బ్యాలెట్ కేంద్రంలో ఓటర్ల సౌకర్యార్థం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలో 2072 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోనున్నట్లు తెలిపారు. మూడు పోలింగ్ బూతుల్లో రద్దీ నియంత్రణ కు రెండు బాక్సులు ఏర్పాటు చేయాలన్నారు. అత్యవసర చికిత్సా కేంద్రం ఏర్పాటు చేయాలని తెలిపారు. ఓటర్లు ఇబ్బంది పడకుండా నీడ కొరకు షామియానాలు, కుర్చీలు, మంచినీరు, ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోలింగ్ ప్రక్రియను అత్యంత బద్రత మధ్య నిర్వహించాలని, అందుకు తగిన పోలిస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రంలో క్యాలెండర్లు, ఇతరత్రా లేకుండా పరిశుభ్రం చేయాలని సూచించారు. వెలుతురు సక్రమంగా ఉండేలా చూడాలన్నారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి సమయం కేటాయించినట్లు తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సమాచారాన్ని అన్ని రాజకీయ పార్టీలకు అందించాలని సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి మంగీలాల్ కు సూచించారు. 4వ తేది నుండి 5వ తేది వరకు నిర్వహించనున్న హెూం ఓటింగ్ లో నియోజకవర్గంలో 78 మంది ఓటు హక్కు వినియోగించు



కోనున్నట్లు ఓటర్లు ఎన్నికల సంఘం సూచించిన విధంగా ఏదేని గుర్తింపు కార్డుతో పాటు ఓటరు స్లిప్పు వెంట తెచ్చుకోవాలని పేర్కొన్నారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి 17 పార్లమెంట్ నియోజకవర్గాల వారిగా బాక్సులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతి రోజు పోలింగ్ జరిగిన పోస్టల్ బ్యాలెట్ బాక్సులను పటిష్ట బద్రత, పోలీస్ బ్యాలెట్ బాక్సులను పటిష్ట బధ్రత, పోలీస్ ఎస్కార్ట్ మధ్య స్ట్రాంగ్ రూముకు తరలించాలని అన్నారు. పోలింగ్ కేంద్రంలో ఓటరు సులువుగా ఓటు హక్కు వినియోగించుకునేలా ఏర్పాట్లు చేయాలని, క్యూ పద్దతిలో ఓటర్లను పోలింగ్ కేంద్రంలోకి అనుమతించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ కేంద్రంలో ధృవీకరణ చేసేందుకు ప్రత్యేకంగా గెజిటెడ్ అధికారికి విధులు కేటాయించాలని సహాయ రిటర్నింగ్ అధికారికి సూచించారు. అనంతరం స్ట్రాంగ్ రూమ్, ఈవియం, వివిప్యాట్ గోదామును తనిఖీ చేశారు. స్ట్రాంగ్ రూములో పోస్టల్ బ్యాలెట్ బద్రపరిచేందుకు ఏర్పాట్లను పరిశీలించి విద్యుత్ సరఫరా లేకుండా చేయాలని తెలిపారు. అనంతరం తనిఖీ రిజిష్టర్లలో సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీఓ, సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి మంగీలాల్, మున్సిపల్ కమిషనర్ రాజేందర్, తహసిల్దార్ శ్రీనివాస్, ఎన్నికల విభాగం డిటి అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

# తహశీల్దార్ కార్యాలయంలో సమయపాలన పాటించరా..?

## దర్శనమిస్తున్న ఖాళీ కుర్చీలు

*ఇనుగుర్తి, మే 3, ప్రభాతవార్త*

ప్రస్తుతం మే నెల 43 డిగ్రీల వడగాల్పులతో కూడిన తీవ్రమైన ఎండలు అన్నింటికి తట్టుకుని ప్రజలు తహశీల్దార్ కార్యాలయానికి తమతమ పనుల నిమిత్తం వస్తే తహశీల్దార్ కార్యాలయంలో మాత్రం ఎండలు కొడితే సేలవు అనే రీతిలో పనుల నిమిత్తం వచ్చిన ప్రజలకు ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్నాయి.వివరాల్లోకి వెళితే....మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయానికి శుక్రవారం ఉదయం 10.30నిమిషాలు అవుతున్నా ఏ అధికారి కూడ విదులకు హాజరు కాకపోవడం గమనార్హం.అధికారులు లేవ్వరు అసమయానికి కూడ కార్యాలయానికి రాకపోవడంతో మండుటెండలో బిక్కుబిక్కు మంటూ,బుక్కెడు మంచినీల్లు తాగుతూ తిరిగి వారివారి ఇండ్లకు



వెళ్ళిపోతు ఇబ్బందులు పడ్తున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కార్యాలయంలో సమయపాలన పాటించేలా చర్యలు తీసుకుని ప్రజలకు ఇబ్బందులు కలుగుకుండా కూడ చూడాలని విన్నవించుకుంటూన్నారు.

# ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో గర్బిణీ స్త్రీలకు ప్రత్యేక అవగాహన

*పాలకుర్తి, మే 3 ప్రభాతవార్త :*




పాలకుర్తి మండలకేంద్రం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ రవిరాథోడ్, డాక్టర్ స్ఫూర్తి స్పందన ఆధ్వర్యంలో మండలంలోని దర్థెపల్లి, కొండాపురం, మల్లంపల్లి గ్రామాలలో ఉన్న గర్బిణీ స్త్రీలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ రవిరాథోడ్ మాట్లాడుతూ గర్బిణీ స్త్రీలకు నాలుగుసార్లు పరీక్షలు చేయడం జరుగుతుందని, గ్రామాలకు పోయి గర్బిణీ స్త్రీలకు ప్రభుత్వ వాహనం ద్వారా ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల వదనదకు నలబై మంది స్త్రీలను తీసుకవచ్చి పరీక్షలు చేసి మళ్లీ తిరిగి వారి ఇంటిదగ్గరకు పంపించడం రావడం జరుగుతుందన్నారు. స్త్రీలకు తగిన సూచనలు, సలహాలు చేయడం జరిగిందని, గర్బిణీ స్త్రీలు మాట్లాడుతూ ప్రభుత్వం పేద మహిళలను ప్రాథమి ఆరోగ్యకేంద్రాల ద్వారా డాక్టర్లకు తగు సూచనలు సలహాలు అందచేస్తు తమ ఆరోగ్యసమస్యలపట్ల ఆలోచించడం మంచినిర్ణయం అని, ప్రభుత్వానికి, వైద్యులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సీహెచ్ఎన్ లిల్లీ డోవర, హెచ్వి ఇందిరాని, ఎంఎల్హెచ్ పి కీర్తన, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు మహిళలు

# ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ పత్రికస్వేచ్ఛ దినోత్సవం

*పాలకుర్తి, మే 3 ప్రభాతవార్త :*

పాలకుర్తి మండలకేంద్రంలో ప్రపంచ వ్యాప్తంగా పత్రికా స్వేచ్ఛ పరిరక్షణకు, పత్రికా స్వేచ్ఛపై అవగాహన కల్పించడానికే ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవం జరుపుకుంటామని మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు గూడూరు లెనిన్ అన్నారు. దీనిలో భాగంగా ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో పత్రిక స్వేచ్ఛ దినోత్సవాన్ని పురస్కరించుకుని రోగులకు, గర్బిణీస్త్రీలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గౌరవ అధ్య క్షుడు మాసంపల్లి నాగయ్య, ప్రధాన కార్యదర్శి చెరిపల్లి అశోక్, కమ్మగాని నాగన్న, బండిపల్లి మధు, కొండపల్లి కుమార స్వామి, గాదెపాక కిరణ్, అబ్బోజు యాకస్వామి, కొత్తకొండ వాసు, వన్నాల ధనుంజయ్, తుటి పర్శరాములు, గజ్జి సంతోష్‌కుమార్, కమ్మగాని వెంకన్న, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.



# ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

**తెలంగాణ డయాగ్నోస్టిక్స్ హబ్ క్వాలిటీ మేనేజర్ శ్వేత**

*నర్సంపేట, ప్రభాతవార్త :*

ప్రతీ ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని తెలంగాణ డయాగ్నోస్టిక్స్ హబ్ క్వాలిటీ మేనేజర్ వీ.శ్వేత అన్నారు. నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఐక్యూఏసీ, ఎన్ఎస్ఎస్, మహిళా సాధికారత సెల్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో కళాశా ప్రిన్సిపల్ డాక్టర్ మల్లం నవీన్ ఆధ్వర్యంలో హెల్త్ అవేర్నెస్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్వేతా మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని.. అందరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆరోగ్యం పట్ల వహించాల్సిన జాగ్రత్తల గురించి ఆమె వివరించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిర్వహించే తెలంగాణ డయాగ్నోస్టిక్స్ హబ్‌లో అందుబాటులో ఉన్న వివిధ టెస్టులు, స్కానింగ్ సదుపాయాల గురించి అందరికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఏ.శ్రీనాథ్, డిస్ట్రిక్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఐ.శివనాగశ్రీను, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ బి.రమేష్, మహిళా సాధికారిత సెల్ కోర్డినేటర్ డాక్టర్ టి.సుమతి, అకాడమిక్ కో ఆర్డినేటర్ యం. నరేందర్, టి.రమేష్, ఎల్. సత్య నారాయణ, డాక్టర్ వి.విష్ణుకుమార్, డాక్టర్ జి.ప్రసూన, ఎం. సమ్మయ్య, డాక్టర్ ఎం.శైలజ, పి.త్యాగయ్య, డాక్టర్ ఆర్.కుమారస్వామి, ఏఓ ఎన్.స్వరూపరాణి, తదితరులు పాల్గొన్నారు.

# ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలి

**-డిఎస్పి తిరుపతిరావు**

*కురవి,మే3,ప్రభాతవార్త*



ఓటుహక్కు కలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటును ప్రశాంతమైన వాతావరణంలో సద్వినియోగం చేసుకోవాలని మహబూబాబాద్ డిఎస్పి తిరుపతిరావు అన్నారు. శుక్రవారం జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు సమస్యాత్మక గ్రామాలైన మొగిలిచెర్ల, రాజోలు గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం ప్రసాదించిన ఓటుహక్కును ప్రశాంతంగా వినియోగించుకునేలా ప్రశాంత వాతావరణం కల్పిస్తామన్నారు. ఎవరు ఎలాంటి ఆందోళన చెందకుండా తమ ఓటుహక్కును నిర్భయంగా వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఎవరైనా అసాంఘిక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట సిఐ నర్సయ్య, ఎస్సై గోపి, సిబ్బంది ఉన్నారు.

# వేసవి నుండి ఆయిల్‌ఫామ్ తోటలను కాపాడుకోవాలి

**-జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జినుగు మరియన్న**

*మహబూబాబాద్,మే3,ప్రభాతవార్త*

వేసవిలో రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో ఆయిల్‌ఫామ్ తోటలను కాపాడుకోవాలని జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ అధికారి జినుగు మరియన్న తెలిపారు. శుక్రవారం జిల్లాలోని పలు ఆయిల్‌ఫామ్ తోటలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్‌ఫామ్ రైతులకు వేసవి యాజమాన్యం, కలుపు యాజమాన్యం, గ్రీన్ మ్యాన్యుర్(పచ్చిరోట్ట ఎరువులు), అంతర్ పంటల గురించి, ఎరువుల వాడకం గురించి రైతులకు పలు సాంక్షేతిక, సలహాలు సూచనలు చేశారు. అదేవిధంగా నూతన రైతులు పంట మార్పిడి చేసి మార్కెట్ డిమాండ్ ఉన్న ఆయిల్‌ఫామ్, ఉద్యానవన పంటలు, మల్బరీ తోటలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయిల్‌ఫెడ్ అధికారి నాగరాజు, రైతులు ప్రతాపనేని పుల్లయ్య, చంద్రయ్య పాల్గొన్నారు.



# పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను పర్యవేక్షించిన జిల్లా ఎన్నికల అధికారి

*జనగామ టౌన్, మే 3 ప్రభాతవార్త :*

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ విధానాన్ని జనగామ జిల్లా కేంద్రంలోని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రాన్ని శుక్రవారం సందర్శించి ఓటు హక్కు వినియోగాన్ని స్వయంగా పరిశీలించారు. 098-జనగామ నియోజకవర్గంలో 1441పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఉన్నాయన్నారు. 714ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఇతర నియోజకవర్గానికి సంబంధించిన ఓటర్లు ఉన్నారన్నారు. మొత్తంగా జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కు వినియోగించుకునేందుకు గాను దరఖాస్తు చేసుకున్నవారు 3373మంది ఓటర్లు ఉన్నారని నియోజకవర్గాల వారీగా ఫెసిలిటేషన్ కేంద్రం ఏర్పాటు చేసినందున శుక్రవారం నుంచి మూడురోజులపాటు ఫెసిలిటేషన్ కేంద్రం అందుబాటులో ఉంటుందని, ఓటుహక్కు వినియోగించుకోవాలని కోరారు. పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకున్నవారందరికి ఓటుహక్కు వినియోగించుకునేలా అప్రమత్తం చేసేందుకు ఎలక్షన్ కమిషన్ నుంచి ఎస్ఎంఎస్ పంపిస్తారని తెలియచేశారు. భారత ఎన్నికల సంఘం విజ్ఞప్తిమేరకు ప్రతీ



ఒక్కరూ ఓటుహక్కు వినియోగించుకోవాలనే ఉద్దేశంతో పోస్టల్ బ్యాలెట్ విధానాన్ని అందుబాటులోకి తెచ్చినందున తప్పనిసరిగా వినియోగించుకోవాలని ఓటర్లకు కలెక్టర్ కోరారు. కలెక్టర్ వెంట జనగామ స్టేషన్ ఘన్‌పూర్ రిటర్నింగ్ అధికారులు, ఆర్డీవోలు, కొమురయ్య, డీఎస్. వెంకన్న, జనగామ ఆర్డీవో కార్యాలయం ఏవో ప్రకాష్‌రావు, తహసీల్దార్ అహ్మద్‌ఖాన్, పోలింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఓటరు ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

## -జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

ఓటు హక్కు కలిగిన ప్రతి ఓటరు పార్లమెంట్ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. శుక్రవారం స్వీప్ నోడల్ అధికారి జడ్పి సిఈఓ విజయలక్ష్మి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ క్రీడా మైదానం నుండి జయశంకర్ విగ్రహం వరకు ఓట్ ఫర్ షూర్ నినాదంతో నిర్వహించిన 5కే రన్ ను జిల్లా ఎన్నికల అధికారి, జల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, జిల్లా ఎస్పి కిరణ్ ఖరేలు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్బంగా జల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ... ఓటు హక్కు కలిగిన ప్రతి ఓటరు పార్లమెంట్ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అవగాహన కొరకు నిర్వహిస్తున్న సీప్ కార్యక్రమములో భాగంగా ఓటర్లకు ఓటు హక్కుపై అవగాహన కల్పించి జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో పోలింగ్ శాతం పెంపోందించడానికి 5కే నిర్వహించడం జరిగిందన్నారు. మే 13వ తేదిన జరిగే పోలింగ్ ప్రక్రియలో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ బాద్యతగా ఓటు హక్కును వినియోగించుకొని పోలింగ్ శాతం అధికంగా నమోదయ్యే విధంగా సహకరించాలని అన్నారు. వేసవి దృష్యా ఉదయమే ఓటు హక్కు వినియోగానికి పోలింగ్ కేంద్రాల్లో ర్యాంపులు, వీల్ చైర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ఓటు హక్కు వినియోగం ద్వారను మంచి




పరిపాలకులను ఎంచుకొనే వజ్రాయుధం ఓటు హక్కు అని తెలిపారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు తప్పని సరిగా ఎన్నికల్లో ఓటు వేయడమే కాకుండా తమ చుట్టుపక్కల వారికి, బంధు మిత్రులను కూడా ఓటు హక్కు వినియోగించుకునేలా చైతన్య పరచాలని సూచించారు. ప్రజాస్వామ్యానికి మూలధారమైన ఓటును ఎన్నికల్లో ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా నిష్పక్షపాతంగా, స్వేచ్చగా వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ కోరారు. ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూ ఎన్నికలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, స్వీప్ నోడల్ అధికారి విజయ లక్ష్మి సిపిఓ శామ్యుల్, ఉద్యాన అధికారి సంజీవరావు, బిసి, ఎస్సి సంక్షేమ అధికారులు శైలజ, సునీత, జిల్లా ఆర్డీవో మంగీలాల్, పట్టణ ప్రజలు, యువత తదితరులు పాల్గొన్నారు.

# అదనపు ఈవీఎంల సప్లమెంటరీ రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

## - జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి పి.ప్రావీణ్య

*వరంగల్ కలెక్టరేట్, మే 3, ప్రభాతవార్త:*

రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో అదపను ఈవీఎంల సప్లమెంటరీ రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి పి.ప్రావీణ్య పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో వరంగల్



పార్లమెంట్ స్థానానికి 42 మంది పోటీలో ఉన్నందున ఎన్నికల సంఘం కేటాయించిన అదనపు ఈవీఎంలకు నియోజక వర్గాల వారీగా వరంగల్ తూర్పు, వర్ధన్నపేటలోని పోలింగ్ కేంద్రాలకు 3 బియులు, నర్సంపేటకు 3 బియుల చొప్పున బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యునిట్లు, వి.వి.ప్యాట్ల సప్లమెంటరీ రాండమైజేషన్‌ను ఈఎంఎస్ వారు రూపొందించిన సాఫ్ట్‌వేర్‌ను వినియోగిస్తూ ఆన్లైన్‌లో జిల్లా ఎన్నికల అధికారి శుక్రవారం ఎన్నికల సహాయ




రిటర్నింగ్ అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలోని 106 వరంగల్ తూర్పు, 107 వర్ధన్నపేట, 103 నర్సంపేట అసెంబ్లీ నియోజకవర్గాలకు 792 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి మొత్తం బ్యాలెట్ యూనిట్లు 2615 బియులు అవసరముండగా మొదటి రాండమైజేషన్ ద్వారా 988, సప్లమెంటరీ రండమైజేషన్ ద్వారా 988, కంట్రోల్ యూనిట్స్ (125 శాతం), మొదటి రాండమైజేషన్ ద్వారా వివి ప్యాడ్స్ (140 శాతం) 1108లను ఎన్నికల నిబంధనల మేరకు కేటాయించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, ఆర్డీఓలు కృష్ణవేణి, సిద్దందత్తు, ఎన్నికల సర్యవేక్షకులు, వివిద రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇవి శ్రీనివాస్, అమరెందర్ రెడ్డి, ఇండ్ల నాగేశ్వరరావు, ఫైజోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ ఓటు సద్వినియోగం చేసుకున్న వృద్ధురాలు

*వరంగల్ కలెక్టరేట్, మే 3, ప్రభాతవార్త:*

మే 13వ తేదీన జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో వృద్ధులకు వికలాంగులకు ప్రభుత్వ ఉద్యోగులకు ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశానుసారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ వరంగల్ ఠాణ పరిధిలో గల మట్టవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో బృందావన కాలనీకి చెందిన 108 సంవత్సరాల మహిళ వృద్ధురాలు పార్లమెంట్ ఎన్నికలలో పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసి తన ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. వరంగల్ ఏసీపి నందిరాం నాయక్ ఆదేశానుసారం మట్టవాడ సిఐ తుమ్మ గోపి తన



పోలీస్ స్టేషన్ పరిధిలోని బృందావన కాలనీలో నడవలేని స్థితిలో ఉన్న పోస్టల్ బ్యాలెట్ కోసం అప్లై చేసుకున్న వృద్ధురాలికి ఎన్నికల అధికారులతో కలిసి వృద్ధురాలు ఇంటికి వెళ్లి దగ్గరుండి వయ వృద్ధురాలు పోస్టల్ బ్యాలెట్ ఓటును వేయించడం జరిగింది.




# రాష్ట్రపతిని కలసిన హుస్సేన్‌నాయక్

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,మే3,ప్రభాతవార్త*



ఢిల్లీలోని రాష్ట్రపతి కార్యాలయంలో జాతీయ ఎస్టి కమిషన్ చైర్మన్, సభ్యులతో కలసి రాష్ట్రపతి ద్రౌపదిముర్మును జాటోతు హుస్సేన్‌నాయక్ ఎస్టి కమిషన్ మెంబర్‌గా ఎన్నికల తర్వాత శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం హుస్సేన్‌నాయక్ మాట్లాడుతూ గిరిజన అభివృద్ధి కోసం భారత ప్రభుత్వం ఎంతో కృషిచేస్తుందని దేశంలో గిరిజనులకు ఎంతో ప్రాధాన్యత ఉందని దీనికి నిదర్శనం దేశ రాష్ట్రపతిగా ఎస్టి సామాజిక వర్గానికి చెందిన వారు ఉండడం సంతోషకరం అన్నారు. ఎస్టి కమిషన్ నిధులతో గిరిజన ప్రాంతాలను అభివృద్ధి చేస్తామన్నారు.

# సబ్‌స్టేషన్‌ను సందర్శించిన జిల్లా అధికారి

*గూడూరు, మే 3, ప్రభాతవార్త*

గూడూరులోని 33/11 కెవి సబ్‌స్టేషన్‌ను జిల్లా పర్యవేక్షణాధికారి జనగం



నరేష్ శుక్రవారం రాత్రి ఆకస్మికంగా సందర్శించారు. సబ్‌స్టేషన్ నిర్వహణను తనిఖీ చేసారు. అంతరాయాలు పరిశీలించి నివారణకు సంబంధించి సబ్‌స్టేషన్ సిబ్బందికి పలు సూచనలు చేసారు. వచ్చే వర్షాకాలం ధృష్ట్యా ఈనెల 15 తర్వాత ఫీడర్ల నిర్వహణను చేపట్టాలని, అందుకు అవసరమైన ప్రణాళికను రూపొందించుకోవాలని ఎఇ ప్రణీత్‌కు సూచించారు. పీక్‌లోడ్ వేళల్లో సిబ్బంది తప్పనిసరిగా అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# ఉత్తమ వైద్య సేవలు అందించాలి

## -జయశంకర్ జిల్లా వైద్యాధికారి మధుసూదన్

*రేగొండ, మే 3, ప్రభాతవార్త*

వైద్యసిబ్బంది కలిసికట్టుగా పని చేసే ఉత్తమ వైద్య సేవలు అందించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా వైద్యాధికారి మధుసూదన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య కేంద్రాన్ని డిఎం అండ్ హెచ్ ఓ మధుసూదన్, డిప్యూటి డిఎంహెచ్వో కొమురయ్య సందర్శించారు. గతంలో ప్రాథమిక వైధ్య ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తే వైద్యాధికారిణి హిమ బిందు వైద్య సిబ్బంది పై దురుసుగా ప్రవర్తిస్తుందని, కంటి వెలుగు డబ్బులు వాడుకుందని ఫిర్యాదున్న విషయం విజితమే. కాగా శుక్రవారం ఐఎన్‌టియుసి వైద్య యూనియన్ జిల్లా అధ్యక్షులు వర్షం స్వామి, డిఎంఅండ్ హెచ్‌ఓ మధుసూదన్, డిప్యూటి డిఎంహెచ్వో కొమురయ్య లో వైదాధికారిని తోపాటు సిబ్బందితో మాట్లాడారు. అందరూ కలిసి పనిచేసే ప్రజలకు నాణ్యమైన ఉత్తమ వైద్య సేవలు అందించి పీహెచ్సీకి పేరు తెప్పించాలని అన్నారు. వారి వెంట యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్, ఉపాధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, వసంత, సహాయ కార్యదర్శి రామారావు, సిహెచ్‌ఓ లింగారెడ్డి, వైద్య సిబ్బంది ఉన్నారు.



# పినపాక సెగ్మెంట్‌లో హోం ఓటింగ్

## -ఓటు హక్కును వినియోగించుకున్న 117 మంది



*మణుగూరు, ప్రభాతవార్త, మే 3 :*

పినపాక అసెంబ్లీ సెగ్మెంట్‌లో దివ్యాంగులు, 85 సంవత్సరాలుపైబడినవారి కోసం శుక్రవారం హోం ఓటింగ్ నిర్వహించారు. పినపాక నియోజకవర్గంలోని 7 మండలాల్లో 45 మంది 85 సంవత్సరాలు పైబడిన వారు 78 మంది దివ్యాంగులు హోం ఓటింగ్ కోసం దరఖాస్తు చేసుకోగా పినపాక అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్ పర్యవేక్షణలో హోం ఓటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఇందుకోసం ముందస్తుగానే ఆయా పార్టీల అభ్యర్థులు, సంబంధిత పార్టీలతో రూట్ మ్యాప్, పోలింగ్ సిబ్బంది, హోం ఓటింగ్‌లో పాల్గొనే వారి వివరాలు తెలిపారు. పినపాక నియోజకవర్గంలో 123 మందికిగాను 117 మంది శుక్రవారం హోం ఓటింగ్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇందులో ఇద్దరు ఓటర్లు చనిపోయినట్లు, మిగతా నలుగురు తమ ఓటుహక్కు ఈ నెల 8 తేదీలోపు వినియోగించుకోవచ్చుని మణుగూరు తహసీల్దార్ రాఘవరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**మణుగూరులో వీఎఫ్‌సీ ఏర్పాటు...**

మణుగూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఇందిరా క్రాంతి భవనం నందు ఓటర్ ఫెసిలిటేషన్ సెంటం (వీఎఫ్‌సీ)ను ఏర్పాటు చేసినట్లు శుక్రవారం పిన పాక నియోజకవర్గ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్ తెలిపారు. పోలింగ్ రోజు విధుల్లో ఉండే పోలింగ్ సిబ్బంది తమ ఓటు హక్కు వినియోగించుకోవడం కోసం ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్(వీఎఫ్‌సీ)ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ అవకాశాన్ని పోలింగ్ రోజు విధుల్లో ఉండే పోలింగ్ సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

జనగామ వార్త
జనగామ టౌన్, పాలకుర్తి, దేవరుప్పుల, తరిగొప్పుల, లింగాలఘణపురం

## రహదారిపై ప్రమాదకరంగా గుంత

*తరిగొప్పుల, మే 3 ప్రభాతవార్త :*



జనగామ-హుస్నాబాద్ ప్రధాన రహదారిలో మండలకేంద్రం మీదుగా నిత్యం వందలసంఖ్యలో వాహనదారులు రాకపోకలు కొనసాగిస్తు ఉంటారు. కాగా, పెద్దచెరువు మత్తడి వద్ద రహదారిపై ప్రమాదకరంగా గుంత ఏర్పడింది. పోయిన వర్షాకాలంలో వరద ఉధృతికి లో లెవల్ కల్వర్టులో నీటిసామర్థ్యం పట్టక రోడ్డుపై వరద ప్రవహించి రోడ్డు కోతకు గురైంది. రాను రాను రోడ్డు కృంగి పెద్దగుంత ఏర్పడింది. నిత్యావసర వస్తువులు, ఇతర పనుల నిమిత్తం పెద్దసంఖ్యలో జిల్లాకేంద్రానికి ప్రజలు వెళ్లుతూ ఉంటారు. ముఖ్యంగా రానరతిసమయాల్లో గుంత ఏర్పడక ప్రమాదం చోటుచేసుకునే అవకాశాలు ఉన్నాయని, ప్రాణనష్టం జరగకముందే సంబంధిత అధకారులు స్పందించి రోడ్డు మరమ్మతు పనులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

## ఇల్లందు ఎమ్మెల్యే కోరంను పరామర్శించిన పాయం

*మణుగూరు, ప్రభాతవార్త, మే 3 :*



ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తండ్రి కోరం పుల్లయ్య మృతిచెందడంతో విషయం తెలుసుకున్న పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శుక్రవారం టేకులపల్లి మండలం కోయగూడెం గ్రామంలో వారి ఇంటికి వెళ్లి పుల్లయ్య పార్థీవదేశానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం కోరం కనకయ్యను పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎండ తీవ్రతకు గురికాకుండా తగు జాగ్రత్తలు పాటించాలి

*అశ్వాపురం,మే03,ప్రభాతవార్త.*



ఎండ తీవ్రతకు గురికాకుండా ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని మండల వైద్యాధికారి డాక్టర్ సంకీర్తన తెలిపారు. జిల్లాలో పగటి ఉష్ణోగ్రతలు 45డిగ్రీలు దాటుతున్న నేపథ్యంలో ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్ళొద్దని, ఎండలో ఎలాంటి రక్షణ లేకుండా తిరిగితే వడదెబ్బ సోకే ప్రమాదముందని శరీర ఉష్ణోగ్రతలను నియంత్రించే వ్యవస్థ శరీరానికి వున్నప్పటికీ వ్యవస్థ బలహీనపడినపుడు ఉష్ణోగ్రత అదుపుతప్పి వడదెబ్బ సోకే ప్రమాదముందని తెలిపారు. ద్రవ పదార్దాలు ఎక్కువగా తీసుకోవాలని నీరు ఎక్కువ తాగాలని మితంగా భోజనం తినాలని ఇంట్లో కిటికీలన్నీ తెరచి వుంచాలని తెలిపారు. రోడ్లపై విక్రయించే కలుషిత ఆహారం తీసుకోరాదని మద్యం సేవించరాదని మాంసాహారం మితంగా తినాలని తెలిపారు. వడదెబ్బ తగిలిన వ్యక్తిని త్వరగా నీడకు చేర్చాలని, శరీరం సాధారణ స్థితికి వచ్చేవరకు చల్లటి నీటిలో ముంచిన తడిగుడ్డతో శరీరం తుడవాలని, ఫ్యాను లేదా చల్లని గాలి తగిలేలా చూడాలని, ఉప్పు కలిపిన మజ్జిగ లేదా చిటికెడు ఉప్పు కలిపిన గ్లూకోజ్ ద్రావణం లేదా ఓఆర్ఎస్ తాగించి దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలని సూచించారు.

## ఘనంగా ఐఎన్‌టీయూసీ 77వ ఆవిర్భావదినోత్సవం

*అశ్వాపురం,మే03,ప్రభాతవార్త.*



ఐఎన్‌టీయూసీ 77వ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం గౌతమీనగర్ కాలనీ గేటు ఎదురుగా భారజల కర్మాగార ఐఎన్‌టీయూసీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎన్‌టీయూసీ సీనియర్ నాయకులు కాలంగి గురువయ్య పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం పట్ల ఎల్లవేళలా ఐఎన్‌టీచూసీ అగ్రగామిలో వుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ నాయకులు బానోత్ సదర్‌లాల్ రన్‌హుస్సేన్ గడ్డం రమేష్ ఎస్‌కే చక్రవర్తి పెదిరెడ్ల బాబూరావు ఎస్‌కే గాలి సోయం రమేష్ లింగా పాఢ్య కేశవరావు మట్టా వీరభద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో అన్నదాతల అగచాట్లు

*అశ్వాపురం,మే03,ప్రభాతవార్త.*



మండలంలో శుక్రవారం సాయంత్రం ఆకస్మికంగా గాలిదుమ్ముతో కూడిన వర్షానికి అన్నదాతలు నానా తంటాలు పడ్డారు. తుమ్మలచెరువు ఆయకట్టు కింద యాసంగి వరికోతలు కోసిన మొండికుంట మల్లె ల మడుగు రామ చంద్రా పురం నెల్లిపాకబంజర రైతులు ధాన్యాన్ని కల్లాల్లో ఆరబెడుతున్నారు. మధ్యాహ్నం మూడుగంటల వరకు ఎండవేడిమికి ప్రజలు రైతులు ఉక్కిరిబిక్కిరి అవుతుండగా అనుకోకుండా ఉరుములు మెరుపులతో కూడిన గాలిదుమ్ముతోపాటు చిన్నపాటి వర్షం పడటంతో కల్లాల్లో ఆరబోసిన ధాన్యాన్ని కాపాడుకునేందుకు బరకాల కోసం రైతులు ఉరుకులు పరుగులు పెట్టారు. యాసంగి వరికోతలు ముమ్మరంగా కొనసాగుతున్న తరుణంలో కురిసిన అకాల వర్షానికి అన్నదాతలు కుదేలవుతున్నారు. వాతావరణం చల్లబడటంతో ప్రజలు శాంతించారు.

## భద్రాద్రి రామయ్యకు స్వర్ణకవచాలంకరణ

*భద్రాచలం కల్చరల్,ప్రభాతవార్త:*

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారి దేవస్థానంలో స్వామివారికి శుక్రవారం స్వర్ణకవచా అలంకరణ నిర్వహించారు. ముందుగా ఆలయ తలుపులు తెరిచి స్వామివారి సుప్రభాత సేవ నిర్వహించారు. అనంతరం ఆరాధన సేవా కాలం అభిషేకం నిత్య బలి హరణ తదితర నిత్య పూజా కార్యక్రమాలు యధావిధిగా జరిపారు. అనంతరం బేడా మండపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై రామయ్య నిత్య కళ్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయానికి అనుబంధమైన మహాలక్ష్మి అమ్మవారికి, ఆంజనేయస్వామివారికీ కూడా స్వర్ణ కవచాలతో అలంకారం చేసారు.

## విజయదుర్గామాత అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన మాజీ సర్పంచ్

*రఘునాథపల్లి, మే 3 ప్రభాతవార్త :*



మండలకేంద్రంలోని శ్రీ విజయ దుర్గామాత రెండవ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం ఆలయ నిర్మాణ దాత రఘునాథపల్లి మాజీ సర్పంచ్ పోకల శివకుమార్ దంపతులు వేదపండితుల సమక్షంలో పంచామృతాభిషేకంతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈసందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలందరూ చల్లంగా ఉండాలని కోరుకుంటూ పాడిపంటలతో రైతులు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు.

## భవన కార్మికుడి కుటుంబానికి ఆర్థికసాయం

*బచ్చన్నపేట, మే 3 ప్రభాతవార్త :*

మండలకేంద్రంలోని భవన నిర్మాణ కార్మికుడు రాగిచెట్టి కిషన్ భార్య భాగ్యమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతిచెందగాన భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆ కుటుంబాన్ని పరామర్శించి రూ.11,500లు ఆర్థికసాయం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు ఎలాంటి ఆపద వచ్చినా తమ సంఘం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అల్వాల ఎల్లయ్య, గంధమల్ల కిష్టయ్య, అల్వాల రాజు, కొల్లూరు రవి, ఉప్పరి నర్సయ్య, అల్వాల ఉప్పలయ్య, కిష్టయ్య, మధురెడ్డి, కుకుడాల పుల్లయ్య, కుక్కుడాల పాండురంగం, రాగిరి మురళి, టేకుల పల్లి సంపత్, గంధమల్ల నరేష్, ఇరుగు మహేందర్, గుడ్ల మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్‌రెడ్డి సభా ప్రాంగణం వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ





కొత్తగూడెం క్రైం, మే 3 - ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో జరగనున్న బహిరంగ సభా ప్రాంగణం వద్ద భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు పరిశీలించారు. హెలిప్యాడ్, పార్కింగ్ స్థలాలను సందర్శించి పట్టణంలో ట్రాఫిక్ రెగ్యులేషన్ గురించి అధికారులకు కొన్ని సూచనలను చేశారు. సామాన్య ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ సాయి మనోహర్, కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్, పాల్గొన్నారు.

## ఘనంగా ఐఎన్‌టీయూసీ ఆవిర్భావ దినోత్సవం



రుద్రంపూర్, మే 3 - ప్రభాతవార్త:
ఐఎన్‌టీయూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సీనియర్ నాయకులు ఆల్బర్ట్, పితాంబరరావుల ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. హెడ్డాఫీస్, సెంట్రల్ వర్క్‌షాప్, సివిల్



డిపార్ట్‌మెంట్‌లలో జెండా ఆవిష్కరించారు. స్వాతంత్ర్యం రాకముందే పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ, శంకర్‌రావు దియో జగ్జీవన్‌రామ్‌లు కలిసి కార్మికుల శ్రేయస్సు కోసం యూనియన్‌ను ఏర్పాటు చేశారన్నారు. కార్మికుల హక్కుల సాధన కోసం ఐఎన్‌టీయూసీ నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో అభిషేక్, మహేష్‌కుమార్, సునీల్, తిరుపతిరావు, స్వామి, పరమేష్, సత్యనారాయణ, శ్రీనివాస్, కృష్ణ ప్రసాద్, బాల, శ్రీనివాస్, మడవి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఘనంగా ఐఎన్‌టీయూసీ ఆవిర్భావ వేడుకలు



రుద్రంపూర్, మే 3 - ప్రభాతవార్త:
ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి ఆదేశానుసారం సెక్రటరీ జనరల్ జనక్‌ప్రసాద్ నాయకత్వంలో ఐఎన్‌టీయూసీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. ఓసీలు, గనులు, డిపార్ట్‌మెంట్‌లలో జెండా ఆవిష్కరణ జరిగింది. ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ పాల్గొని పతాకావిష్కరణ చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో రఘురాంరెడ్డిని గెలిపించాలని కోరారు. సీఎం రేవంత్‌రెడ్డి సభకు భారీగా తరలి రావాలని పిలుపునిచ్చారు. కాల్వ నాగభూషణం, గోపు కుమారస్వామి, రాజయ్య, సత్తార్‌పాషా, మోహన్‌రెడ్డి, శనిగరపు కుమార్, శంకర్‌బాబు, సాగర్, భీముడు, అలోక్, సైమన్, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాల తనిఖీ

నూతనకల్,3మే,ప్రభాతవార్త:
ఈనెల 13న జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఎన్నికల సిబ్బందికి,ఓటర్లకు ఏర్పాటు చేసే మౌలిక సదుపాయాల ఏర్పాట్లను మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని వసతులను ఎంపిడివో సునీత శుక్రవారం తనిఖీ చేశారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్న దృష్ట్యా పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు చలువ పందిళ్ల ఏర్పాటుకై పోలింగ్ కేంద్రాలను పరిశీలించినట్లు తెలిపారు.

## వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



కొత్తగూడెం స్పోర్ట్స్, మే 3 - ప్రభాతవార్త:
జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి క్రీడా శిక్షణా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా యువజన క్రీడల అధికారి పరంధామరెడ్డి అన్నారు. స్థానిక త్రీ ఇంక్లైన్ తెలంగాణ క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన రెజ్లింగ్ వేసవి శిక్షణా శిబరాన్ని ఆయన ప్రారంభించారు. 50 మంది బాలబాలికలు ఈ శిక్షణలో పాల్గొనగా వారిని ఉద్దేశించి మాట్లాడారు. బాలబాలికలకు పాఠశాలల సెలవులను



పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ద్వారా నిర్వహిస్తున్న వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను బాల, బాలికలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని, ప్రతీ ఒక్కరూ చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తి కనపర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ శిబిరం ఇంచార్జి కాశీహుస్సేన్, కోచ్ నిహారిక, ఇనిగాల మొగిలి పాల్గొన్నారు.

## జీఎం పర్సనల్ బసవయ్యకు ఘన సన్మానం




కొత్తగూడెం అర్బన్, మే 3 - ప్రభాతవార్త:
ఉద్యోగ విరమణ పొందిన సింగరేణి జీఎం పర్సనల్ బసవయ్యను ప్రకృతి ఆశ్రమంతో గురువారం రాత్రి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు శాలువాలు కప్పి జ్ఞాపికలను అందజేశారు. ఆయన సేవలను కొనియాడారు. ఆశ్రమ నిర్వాహకుడు సుగుణారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జాతీయ ట్రేడ్ యూనియన్ నాయకులు గొల్లపల్లి దయానంద్, కృష్ణయ్య, జేబీ శౌరి, మారపాక రమేష్, గుండపనేని సతీష్, కమలారాణి, మొక్కల రాజశేఖర్, మహ్మద్ ముస్తఫా, ప్రసాద్, గద్దం రాజశేఖర్, జుబేదా, షేక్ నభీ సాహెబ్, నరసింహారావు, భిక్షులాల్, శివ, సురేష్ నాయక్, జోగారావు, పిచ్చయ్య, శంకర్, కొండ జంపన్న తదితరులు పాల్గొన్నారు.



## వేసవి తీవ్రత దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలి - కలెక్టర్ ప్రియాంక ఆల

కొత్తగూడెం కలెక్టరేట్, మే3 - ప్రభాతవార్త:
జిల్లావ్యాప్తంగా వడగాల్పులు, ఉష్ణోగ్రతలు తీవ్రరూపం దాల్చుతున్న క్రమంలో జిల్లా వాసులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల సూచించారు. దాహం వేయకపోయినా వీలున్నప్పుడు శుభ్రమైన తాగునీటిని సేవించాలన్నారు. బయటకు వెళ్లే సమయంలో తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు వెంట ఉంచుకోవాలని, ఇంటివద్ద తయారు చేసిన నిమ్మరసం, మజ్జిగ, లస్సీ వంటి చలువనిచ్చే పానీయాలకు ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. నీటిశాతం ఎక్కువగా ఉండే సీజనల్ పండ్లు, కూరగాయలను తీసుకోవాలన్నారు. వదులుగా ఉండే కాటన్ దుస్తులను ధరించాలన్నారు. మధ్యాహ్నం 11 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు అవసరమైతే తప్ప ఎండల్లో బయట ఉండవద్దని సూచించారు.

## సీఎం సభను విజయవంతం చేయండి



కొత్తగూడెం, మే 3 - ప్రభాతవార్త:
సీఎం రేవంత్‌రెడ్డి సభను విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ నాయకుడు ఎడవల్లి కృష్ణ కోరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంతో పాల్గొంటారని, ప్రకాశం స్టేడియంలో జరిగే ఈ సభకు జిల్లా నలుమూలల నుంచి భారీగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళా నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## మోడీ నిరంకుశ పాలనకు చరమగీతం పాడుదాం



కొత్తగూడెం, మే 3 - ప్రభాతవార్త:
మోడీ నిరంకుశ పాలనకు చరమగీతం పాడుదామని, ఐక్యతతో కాంగ్రెస్‌ను గెలిపిద్దామని అఖిలపక్షం నాయకులు పిలుపునిచ్చారు. స్థానిక శేషగిరి భవన్‌లో జరిగిన విలేఖరుల సమావేశంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ... దేశంలో మోడీ నిరంకుశ పాలన రోజురోజుకు ఎక్కువవుతోందని, ఈసారి జరిగే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పక తప్పదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సాబీర్‌పాషా, జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖరరావు, చలిగంటి శ్రీనివాస్, చంద్రగిరి శ్రీనివాస్‌రావు, కంచర్ల జమలయ్య, మాచర్ల శ్రీనివాస్, చారి, బోయిన విజయ్‌కుమార్, గిద్దాడ నగేష్, కాంగ్రెస్ నాయకులు కోనేరు సత్యనారాయణ, నాగ సీతారాములు, జేవీఎస్ చౌదరి, తూము చౌదరి, తోట దేవీప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## గాలిదుమారంలో ఇంటి పైకప్పు రేకులు ధ్వంసం

పాల్వంచ క్రైం, మే 3 - ప్రభాతవార్త:



మండలంలోని దంతెలబోర ఎస్సీ కాలనీ పంచాయతీలో సీతారాంపురం వలస ఆదివారం గ్రామంలో శుక్రవారం సాయంత్రం ఈదురు గాలులు, గాలి దుమారం బీభత్సం సృష్టించింది. సుమారు 25 ఇళ్ల పైకప్పు రేకులు లేచిపోయి ధ్వంసమయ్యాయి. అధికారులు పరిశీలించి తమను ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

# ఆదివాసీల ఆరోగ్య బాధ్యత సామాజిక ఆరోగ్య కార్యకర్తలదే

## -ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్

*భద్రాచలం, ప్రభాతవార్త :*

మారుమూల ప్రాంతంలో నివసిస్తున్న వలస ఆదివాసీ గిరిజనుల ఆరోగ్య స్థితిగతులను గుర్తించి వారికి తాత్కాలిక వైద్య పరీక్షలు జరిపి వారు ఆరోగ్యంగా ఉండలా చూసుకోవాల్సిన బాధ్యత సంబంధిత సామాజిక ఆరోగ్య కార్యకర్తలదేనని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ అన్నారు. శుక్రవారం ఐటిడిఏలోని వైటీసీలో సామాజిక ఆరోగ్య కార్యకర్తల శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని శిక్షణ తీసుకున్న ఆరోగ్య కార్యకర్తలకు పలు సూచనలు చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ .. మారుమూల ఆదివాసీ గిరిజన గ్రామాలలో వైద్య సిబ్బంది, ఏఎన్ఎం, ఆశావర్కర్‌లు వెళ్ళలేని గ్రామాలలో అక్కడ నివసిస్తున్న గిరిజనులకు ఆరోగ్యపరంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవడానికి ఆ గ్రామంలో చదువుకున్న యువతీ, యువకులను గుర్తించి వైద్యశాఖ తరుపున ప్రత్యేక శిక్షణ ఇప్పించడం జరిగిందని ఆయన అన్నారు. శిక్షణ తీసుకున్న యువతీ, యువకులు ఆ గ్రామంలోని గిరిజన కుటుంబాలకు ముఖ్యంగా తల్లిపిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, గర్భిణీ స్త్రీలకు సమయానుకూలంగా మూడు నెలలు, ఐదు



నెలలకు, ఏడు నెలలకు, 9 నెలలకు తప్పనిసరిగా చెకప్ చేస్తూ ఉండాలని అలాగే రక్తహీనతతో బాధపడుతున్న చిన్నారులను గుర్తించి వారికి పౌష్టికారమైన ఆహారం తీసుకునేలా తల్లులకు వివరించాలని, గ్రామంలోని పెద్దలకు తప్పనిసరిగా బీపీ, షుగర్, మలేరియా, డయేరియా వంటి చెకప్‌లు చేస్తూ ఉండాలని, హైరిస్కు ఉన్న గర్భిణీల పట్ల శ్రద్ధ తీసుకుని వారిని గుర్తించి వారికి దగ్గరలో ఉన్న ఆసుపత్రికి తీసుకెళ్ళి వైద్య పరీక్షలు చేయించాలని, అలాగే డెలివరీకి సిద్ధంగా ఉన్న గర్భిణీలకు నొప్పులు రాగానే 108కు ఫోన్ చేసి ఏరియా ఆసుపత్రికి గాని, దగ్గరలో ఉన్న పీహెచ్‌సీకు గాని తీసుకుని తల్లి బిడ్డ క్షేమంగా ఉండేలా నార్మల్ డెలివరీ చేయించాలని, ప్రతి రోజు గ్రామంలో తిరుగుతూ గ్రామంలోని గిరిజనులకు ఆరోగ్య సూత్రాలు చెప్పుకుంటూ అవగాహన కల్పించాలని, ఆశా వర్కర్‌లతో సమన్వయంతో ఉండి పనులు చేయాలని, నవజాత శిశువును గుర్తించి మంచిగా లేకపోతే పీహెచ్‌సీకు తీసుకుని వారికి వైద్య పరీక్షలు చేయించి పౌష్టికరమైన ఆహారం అందేలా చూడాలని అన్నారు. అలాగే గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక ఆరోగ్య సూత్రాలు చెప్పుకుంటూ కుటుంబ నియంత్రణ పాటించేలా సలహాలు ఇవ్వాలని, చిన్నపిల్లలకు న్యూట్రిషన్ గర్భిణీలకు బాలామృతం తినిపించాలని అన్నారు. శిక్షణ తీసుకున్న సామాజిక ఆరోగ్య కార్యకర్తలు మీ గ్రామంలో వైద్యం పరంగా ఏమైనా అనుమానాలు వస్తే దగ్గరలో ఉన్న వైద్య సిబ్బందిని సంప్రదించి సందేహాన్ని నివృత్తి చేసుకోవాలని తెలుపుతూ, గర్భిణీ స్త్రీలు నవజాత శిశువుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అనంతరం శిక్షణ తీసుకుని సామాజిక ఆరోగ్య కార్యకర్తలకు మెడికల్ కిట్లు అందించడం జరిగిందని, 104 మంది యువతీ, యువకులకు శిక్షణ ఇప్పించామని డీఎం అండ్ హెచ్‌వో శిరీషకు పీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడీఎం హెచ్‌వో భాస్కర్, డా. సుకృత, హెచ్ఈవో దుర్గయ్య, స్వచ్ఛంద సంస్థ సభ్యులు నరేందర్, సామాజిక ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా రామయ్య కళ్యాణం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండుగగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

# దివ్యాంగులు, వయో వృద్ధులకు హోం ఓటింగ్

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండలంలోని దివ్యాంగులు, వయో వృద్ధులకు శుక్రవారం హోం ఓటింగ్‌ను అధికారులు నిర్వహించారు. మండల పరిధిలోని 17 మంది హోం ఓటింగ్‌లకు ధరఖాస్తు చేసుకోగా .. వారి వద్దకు వెళ్ళి అధికారులు ఓటింగ్ నిర్వహించారు. 10 మంది 85 సంవత్సరాలు నిండిన వయో వృద్ధులు, ఏడుగురు దివ్యాంగులు హోం ఓటింగ్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చర్ల డిప్యూటీ తహసిల్దార్ భరణిబాబు, దుమ్ముగూడెం ఎంపీవో ముత్యాలరావు, ఏవో నవీన్, మండల గిర్దావర్ లక్ష్మయ్య, జూనియర్ అసిస్టెంట్ బీ. చంద్రశేఖర్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అధిక ధర ముద్రించిన ఔషధ కంపెనీపై కేసు నమోదు

*భద్రాచలం, ప్రభాతవార్త :*



భద్రాచలం పట్టణంలోని ఓ మెడికల్ ఏజెన్సీలో తనిఖీల్లో భాగంగా గుర్తించిన ఒక యాంటీ -ఫంగల్ మందు అయిన గ్రిసోవెల్ -ఎఫ్‌పీ 250 (గ్రిసియోఫల్విన్) టాబ్లెట్లపై రూ. 80 ముద్రించడంపై డ్రగ్గ్ ప్రైస్ కంట్రోల్ ఆర్డర్ -2013 (ఔషధ ధరల నియంత్రణ చట్టం -2013) కింద అట్టి మందు తయారీదారుడు అయిన ఎం/ఎస్ అల్వెంటో ఫార్మా లిమిటెడ్, హిమాచల్‌ప్రదేశ్ కంపెనీపై కేసు నమోదు చేశారు. ఈ ఔషధంపై ఔషధ ధరల నియంత్రణ చట్టం 2013 ప్రకారం కేవలం రూ. 19. 83 మాత్రమే ముద్రించాల్సి ఉంది. ఈ తనిఖీల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఔషధ నియంత్రణ పరిపాలన సహాయ సంచాలకులు జీ. ప్రసాద్, సీ. హెచ్. సంపత్‌కుమార్, జిల్లా ఔషధ తనిఖీ అధికారులు, పాల్గొన్నారు.

# పర్ణశాలను సందర్శించిన ఎన్నికల అబ్జర్వర్ చరణ్‌సింగ్

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ము గూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలను పంజాబ్ క్యాడర్‌కు చెందిన ఐపీఎస్ అధికారి ఎన్నికల అబ్జర్వర్ చరణ్‌సింగ్ ఐపీఎస్ శుక్రవారం సందర్శించి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సీతమ్మవారి నారచీరల ప్రదేశం, పంచవటి కుటీరాన్ని తిలకించారు. పర్ణశాల ప్రాశస్త్యాన్ని దేవాలయ సిబ్బంది ఆయనకు వివరించారు. ఆయన వెంట దుమ్ముగూడెం పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ వార్త



జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హార్‌రావు, రేగొండ

# సీఎంపీఎఫ్ రుణాలపై అధికారులతో చర్చ

*భూపాలపల్లి, ఎప్రిల్03, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గనిని శుక్రవారం సీఎంపీఎఫ్ ఇన్స్‌పెక్టర్ చిరంజీవి, ఎస్ఓఎం జాకీర్‌హుస్సేన్, వెల్ఫేర్ ఆఫీసర్ సందీప్‌కుమార్ సమక్షంలో ఏఐటియుసి ఫిట్ సెక్రటరీ దోర్నాల తిరుపతి అభ్యర్థన మేరకు పెండింగ్‌లో ఉన్న సీఎంపిఎఫ్ రుణాల గురించి చర్చించటం జరిగింది. స్పందించిన అధికారులు సకాలంలో ఆన్‌లైన్ సిస్టం ద్వారా కార్మికులకు సీఎంపిఎఫ్ రుణాలు అందుబాటులో తీసుకురాబోతున్నామని, అనివార్యం మూలంగా కొంత జాప్యం జరుగుతుందని, అతి త్వరలో అర్హులైన కార్మికులందరికి సీఎంపీఎఫ్ రుణాలు, వితంతు పెన్షన్‌లను అందజేస్తామని ప్రకటించారు. సీఎంపీఎఫ్‌కు సంబందించిన ఏ విషయం పెండింగ్‌లో ఉండకుండా చేస్తామని హామీ ఇవ్వటం జరిగిందని ఫిట్ సెక్రటరీ తిరుపతి తెలిపారు.

# త్వరలో లారీ అసోసియేషన్‌కు ఎన్నికలు

*భూపాలపల్లి, ఎప్రిల్03, ప్రభాతవార్త*

భూపాలపల్లి పట్టణంలోని ది కాకతీయఖని లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు త్వరలో ఎన్నికలు జరగనున్నాయి. ఈ మేరకు లారీ యజమానులు సమావేశం నిర్వహించి గత పాలకవర్గం కాలపరిమితి ఈనెల 2తో ముగిసినందున నూతన కమిటీ వేయటం కోసం ఈనెల 10న కార్యవర్గ సమావేశం నిర్వహించాలని తీర్మాణం చేశారు. బ్యాలెట్ పద్దతిలో నూతన కమిటీని ఎన్నుకునేందుకు మరో మారు ఎన్నికలు జరగనున్నాయి.

# కోటగుళ్లలో జిల్లా ప్రధాన ఆసుపత్రి వైద్య బృందం పూజలు

*గణపురం, మే 3, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వ రాలయం కోటగుళ్ళ లో శుక్రవారం పర్వదినం సందర్భంగా భూపాలపల్లి జిల్లా ప్రధాన ఆసుపత్రి వైద్యుల బృందం స్వామివారికి అభిషేకం నిర్వహించారు. గణపతి పూజతో అర్చకులు నరేష్ పూజా కార్య క్రమాలను ప్రారంభించిన అనంతరం స్వామివారికి నందీశ్వరునికి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేసి ఘనంగా సన్మానించారు.

# డిగ్రీ పరీక్షలు వాయిదా వేయాలి

## -ఎన్ఎస్‌యుఐ డిమాండ్

*భూపాలపల్లి రూరల్, మే 3, ప్రభాతవార్త*



ఈ నెల 6వ తేది నుండి కాకతీయ యూనివర్సిటీ పరిధిలో జరిగే డిగ్రి ఎగ్జామ్స్ వాయిదా వేయాలని ఎన్ఎస్‌యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టివాడ సురేష్ డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ వేసవికాలంలో ఎండలు 45 డిగ్రీలు దాటి తీవ్రంగా ఉన్నందున విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని అన్నారు. వడదెబ్బకు విద్యార్థులు గురి కావడం జరుగుతుందని దీనిని దృష్టిలో ఉంచుకొని యూనివర్సిటి అధికారులు ఈ నెలలో జరిగే డిగ్రి పరీక్షలు వాయిదా వేయాలని డిమాండ్ చేశారు.

# కోరం పుల్లయ్యకు నివాళులు అర్పించిన ప్రెస్‌క్లబ్ సభ్యులు

బయ్యారం,మే3,ప్రభాతవార్త



ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తండ్రి కోరం పుల్లయ్య శుక్రవారం అనారోగ్యంతో మరణించగా బయ్యారం ప్రెస్‌క్లబ్ సభ్యులు వారి స్వగ్రామం టేకులపల్లి మండలం కొయగూడెం గ్రామానికి వెళ్లి పుల్లయ్య భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్రగాఢసానుభూతి వ్యక్తం చేశారు. నివాళులు అర్పించిన వారిలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు సంకపల్లి సుమన్‌రెడ్డి, సభ్యులు నాయిని ఇంద్రారెడ్డి, నీలారపు సంపత్, కపిల్, వినయ్, నర్సయ్య, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంక్‌లో నగదు ఇచ్చేందుకు ఇబ్బందులు పెడ్తున్నారు : ఎంపిపి

నెల్లికుదురు, మే 3, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాలో కనీసం రూ.20వేలు డ్రా చేసుకుందామంటే,నగదు లేదంటూ రోజులుగా తిప్పుకుంటూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని స్థానిక ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు బ్యాంక్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎంపిపి విలేకరులతో మాట్లాడుతూ......గత మూడు రోజులనుండి రూ.1లక్ష నగదు తీసుకోవడానికి బ్యాంక్ వెళ్ళగా,మేనేజర్ తీసుకోమంటున్నాడని,క్యాష్ అధికారి మాత్రం లేవంటు,గంట ఆగిరండి,మధ్యాహ్నంం రండి అంటూ తిప్పుకోవడంతో బ్యాంక్ వినియోగదారుల అసవరాలకు ఇబ్బందులు కల్గిస్తున్నారన్నారు.మరో రోజు బ్యాంక్ మేనేజర్‌కు ఫోన్‌ద్వార నగదు ఇస్తారా,బ్యాంక్‌కు రమ్మంటారా అని పోన్ చేస్తే వెంటనే అర్థగంటలో రండి నగదు ఇస్తామని తీరా హడావుడిగా బ్యాంక్‌కు వెళ్తె మీరు అలస్యంగా వచ్చారు,నగదు ఐపోయిందని సమాదానం ఇవ్వడమేమిటని ఆరోపిస్తున్నారు.శుక్రవారం కనీసం రూ.20వేలు ఇవ్వమంటే లేవ్వని ఇవ్వలేదన్నారు.కనీసం రూ.20వేలు కూడ ఇవ్వలేనపుడు బ్యాంక్ ఖాతాదారులకు ఏవిదమైన సహాకారం చేస్తున్నట్లని ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఖాతాదారులు నగదు చెల్లింపులు జరిపేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# అక్రమంగా చెరువుమట్టి తవ్వకాలు

## చోద్యం చూస్తున్న అధికారులు

ఇనుగుర్తి, మే 3, ప్రభాతవార్త

మండలంలోని చీన్యాతండా పరిధిలోని చిట్టిపాక చెరువులో గుత్తెదారు అక్రమంగా తన ఇష్టం వచ్చినట్లు చెరువు మట్టిని తవ్వుతున్నాడని పలువురు ఆరోపిస్తున్నారు.వివరాల్లోకి వెళితే.....మండలంలో బిటి రోడ్డు చేపడుతున్న గుత్తెదారు గత 4,5రోజులుగా ఏలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా తవ్వకాలకు పెద్దపెద్ద యంత్రాలను ఉపయోగిస్తూ,తరలించడాని టిప్పర్ల సహాయంతో రూ.లక్షల విలువచేసె చెరువు మట్టిన బిటి రోడ్డుకు తరలిస్తున్నాడని పలువురు ఆరోపిస్తున్నారు.ఈ విషయంను రెవిన్యు అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు.ఇదే విషయంపై ఇరిగేషన్ డిఈ కుమారస్వామి,తహశీల్దార్ దామోదర్‌లను అడుగగా తమకు ఎవ్వరు ఇంతవరకు సమాచారం ఇవ్వలేదని,అక్రమంగా చెరువులో మట్టిని తరలిస్తున్న వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# రామయ్య సేవలో హర్యానా గవర్నర్ పర్సనల్ సెక్రటరి

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని శుక్రవారం హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ పర్సనల్ సెక్రటరి ఆర్.మహేష్ దర్శించుకున్నారు. భద్రాచలం చేరుకున్న ఈయనకు పట్టణ సీఐ వై.సంజీవరావు, ఎస్సై విజయలక్ష్మిలు మర్యాదపూర్వకంగా కలిసి సాదర స్వాగతం పలికారు. దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకున్న మహేష్‌కు దేవస్థాన పర్యవేక్షకుడు లింగాల సాయిబాబా దేవస్థాన మర్యాదలతో స్వాగతం పలికారు. ముందుగా బలిపీఠం దర్శించుకుని శ్రీస్వామి వారి అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి క్షేత్రమహత్యాన్ని వివరించారు. అంతరాలయంలో శ్రీస్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. పర్యవేక్షకుడు లింగాల సాయిబాబా స్వామి వారి పట్టువస్త్రాలు, కళ్యాణ తలంబ్రాలు, శ్రీస్వామి మెమోంటో, మహాలడ్డూ ప్రసాదాన్ని అందజేశారు.

# రక్తదానం చేసిన వైద్యుడు డా.ఎం.గురుతేజ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని ఎంఐఎంఎస్ హాస్పిటల్‌లో (ఆర్థోపెడిక్) ఎముకల వైద్య నిపుణులుగా విధులు నిర్వహిస్తున్న డా.ఎం.గురుతేజ రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. తన కూతురు యం.సాయిదియాన్షి పుట్టినరోజును సందర్భంగా స్థానిక రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంకు నందు స్వచ్ఛందంగా ఓ పాజిటివ్ రక్తదానం చేశారు. ఈ సందర్భంగా గురుతేజ మాట్లాడుతూ .. తన కుమార్తె జన్మదిన సందర్భంగా రక్తదాన చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. వేసవి తీవ్రత ఎక్కువగా ఉండడంతో బ్లడ్ దొరకక చాలా మంది ఇబ్బంది పడుతున్నారని, యువత విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి ముందుకు రావాలని కోరారు.

# భద్రాద్రి జిల్లా స్థాయిలో ఎంసెట్ మోడల్ పరీక్ష

సారపాక, ప్రభాతవార్త :



గత రెండు సంవత్సరాలుగా ఎంసెట్‌లో రాష్ట్ర స్థాయి ర్యాంకులతో టాప్‌టెన్ కాలేజీల్లో సీట్లు సాధిస్తున్న సారపాక బ్రిలియంట్ కళాశాల ఆధ్వర్యంలో మే నుంచి జరగబోయే ఎంసెట్ పరీక్ష వ్రాయబోయే విద్యార్థిని, విద్యార్థులకు పరీక్షపై అవగాహన కల్పించుటకు మోడల్ పరీక్షను భద్రాద్రి జిల్లా స్థాయిలో ఈ నెల 05వ తేదీన ఆదివారం ఉదయం 9 గంటలకు బ్రిలియంట్ కళాశాల సారపాక నందు నిర్వహించనున్నట్లు కళాశాల చైర్మన్ బీఎన్ఆర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని ఎంసెట్‌కు అప్లై చేసి మే 7 నుంచి పరీక్ష రాయదలచిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ సూచించారు. ఈ మోడల్ పరీక్ష వ్రాయు విద్యార్థులకు ఒక ముందుగానే తమ పేర్లను నమోదు చేసుకోవాలని, పూర్తి వివరాలను బ్రిలియంట్ జూనియర్ కళాశాల నందు, లేదా ఫోన్‌నెంబర్ 9866283566. 9705137128లను సంప్రదించాలని తెలియజేశారు.

# దేవుని గదిలోనే దొంగతనం

భీమారం,ప్రభాతవార్త :

దేవుడని కూడా చూడకుండా ఏకంగా గుడిలోనే దొంగతనం చేసి పట్టుబడ్డ దొంగలు.ఈ సంఘటన జగిత్యాల జిల్లా భీమారం మండలం దేశాయిపేట గ్రామంలో జరిగింది.మేడిపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దేశాయిపేట గ్రామంలోని ఎల్లమ్మ గుడిలో గురువారం రాత్రి దొంగలు చొరబడి అమ్మవారి బంగారు ఆభరణాలు దొంగలించారు.అయితే దొంగలు దొంగతనానికి పాల్పడుతున్న దృశ్యాలు అక్కడ ఉన్న సిసి కెమెరాలో చిక్కడంతో గ్రామస్తులు వెల్లి చూడగా దొంగలు పరుగులు తీసి అక్కడ నుంచి తప్పించుకునే ప్రయత్నం చేయగా వెంబడించి రంగాపూర్ వద్ద పట్టుకొని స్వల్ప దేహశుద్ది చేసినట్లు తెలిసింది.దొంగలను వెంటనే స్థానిక పోలీసులకు అప్పగించారు.దొంగతనానికి పాల్పడిన నిందితులు కోరుట్లకు చెందిన వారని తెలిపారు.







# మరిపెడను లెప్రసి రహిత మండలంగా నిలపాలి

## -డాక్టర్ రవినాయక్

మరిపెడ,మే3,ప్రభాతవార్త



మరిపెడ మండలాన్ని లెప్రసి రహిత మండలంగా తీర్చిదిద్దే బాధ్యత మనందరిపై ఉందని పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ రవినాయక్ అన్నారు. శుక్రవారం తొర్రూరు ఉప వైద్యాధికారి మురళిధర్ ఆధేశానుసారం డిప్యూటి మెడికల్ ఆఫీసర్ సిహెచ్ వనాకర్ ఆధ్వర్యంలో ఎల్సిడిసి కేసు డిటెక్షన్ క్యాంపస్‌లో గుర్తించిన 31మంది లెప్రసి, హెచ్ఐవి, ఎయిడ్స్ అనుమానిత కేసులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అందులో ముగ్గురిని కుష్ఠు రోగులుగా గుర్తించి వారికి బహుళ ఔషద చికిత్స చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తాము నివసించే ఇంటితోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే వ్యాదులు దరిచేరవన్నారు. ఈ కార్యక్రమంలో వైద సిబ్బంది సుదర్శన్, వెంకటేశ్వర్లు, శోభారాణి, సుధాకర్, జమున, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలి

## -రూరల్ ఎస్సై దీపిక

మహబూబాబాద్,మే3,ప్రభాతవార్త



త్వరలో జరుగబోయే లోక్‌సభ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మహబూబాబాద్ రూరల్ ఎస్సై దీపిక అన్నారు. శుక్రవారం మండలంలోని అమనగల్ గ్రామంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఎన్నికల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా చూడాలని అన్నారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు కచ్చితంగా ఉపయోగించుకోవాలని సూచించారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తే ఎంతటివారినైనా సహించేది లేదన్నారు. చట్టానికి లోబడి నడుచుకోవాలన్నారు. వారి వెంట ఏఎస్సై రమేష్, సిబ్బంది రాందాస్, విజయ్ తదితరులు ఉన్నారు.

# వీరభద్రప్రసాదరావు సేవలు మరువలేనివి

## -ఎంపి మాలోతు కవిత

కురవి,మే3,ప్రభాతవార్త



కురవి రేషన్ డీలర్ పెనుగొండ వీరభద్రప్రసాదరావు(తమ్మళ్ల వీరన్న) సేవలు మరువలేనివని మహబూబాబాద్ ఎంపి మాలోతు కవిత అన్నారు. ఇటీవల డీలర్ వీరభద్రప్రసాదరావు మరణించడంతో శుక్రవారం వారి ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుమారులను ఓదార్చి దైర్యం చెప్పారు. ఆమె వెంట నూతక్కి పద్మానర్సింహరావు, సాంబశివరావు, శ్రీనివాస్, మల్లిఖార్జున్, సంతోష్, వెంకన్న తదితరులు ఉన్నారు.

## సీఎం సభ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి తుమ్మల



కొత్తగూడెం, మే 3 - (ప్రభాతవార్త):

ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి, మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్‌ల విజయాన్ని కాంక్షిస్తూ శనివారం కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో జరిగే సీఎం రేవంత్‌రెడ్డి బహిరగ సభ ఏర్పాట్లను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం పరిశీలించారు. ఎమ్మెల్యే కూనంనేని, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, పువ్వాళ్ల దుర్గాప్రసాద్‌లతో కలిసి ప్రకాశం స్టేడియంలో సభాస్థలిని చూశారు. ఉదయం 10 గంటలకు సీఎం సభా స్థలికి చేరుకుంటారని, కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం పార్టీల నాయకులు వేలాదిగా తరలి రావాలని కోరారు. సీఎం సహకారంతో త్వరలోనే రైతుబంధు, పంట నష్టం, సాగునీటిని కూడా అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో తుళ్లూరి బ్రహ్మయ్య, విజయబాబు, బిక్కసాని నాగేశ్వరరావు, టీపీసీసీ నాగసీతారాములు, గోపాలరావులు పాల్గొన్నారు.

## వడదెబ్బకు మహిళ మృతి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని అడవిరామవరం గ్రామానికి చెందిన సున్నం చిన్నక్క (54) అనే మహిళ గురువారం వరినూర్పిడికి వెళ్ళి వడదెబ్బకు గురై శుక్రవారం మృతిచెందింది. మృతురాలు చిన్నక్కకు వడదెబ్బ తగలడంతో కుటుంబసభ్యులు ఆమెకు వైద్య చికిత్సల నిమిత్తం భద్రాచలం తరలించారు. వైద్యుల సూచనల మేరకు మెరుగైన వైద్యం కోసం ప్రైవేటు ఆసుపత్రికి వెళ్తుండగా మార్గ మాధ్యలో మృతిచెందింది. మృతదేహాన్ని మాస్‌లైన్ మండల కమిటీ నాయకులు సందర్శించి నివాళులు అర్పించారు. వడదెబ్బకు గురై మృతిచెందిన సున్నం చిన్నక్క కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## కరుణించిన వానదేవుడు



బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

చాలా రోజుల నుంచి 44 డిగ్రీల వరకు నమోదవుతున్న ఉష్ణోగ్రతతో ఉక్కిరి బిక్కిరి అయిన ప్రజలు శుక్రవారం కురిసిన భారీ వర్షానికి ఉపశమనం పొందారారు. బూర్గంపహాడ్ మండలంలో ప్రతిరోజు ఉష్ణోగ్రతలు పెరగడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఉదయం 7 గంటల నుంచి మొదలైన వేడి, రాత్రి పది గంటల వరకు వేడి గాలులు ఉక్కపోతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. భగ్గుమంటున్న ఉష్ణోగ్రతలతో చిన్న పిల్లలు వృద్ధులు బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. భారీగా పెరిగిన ఉక్కపోతతో తడిసి ముద్ద అవుతున్నారు. ఈ నేపథ్యంలో కరుణించిన వానదేవుడు భారీ వర్షం కురిపించడంతో కొంతవరకు వాతావరణం చల్లబడింది. భారీ ఈదురుగాలులు ఉరుములు మెరుపులతో ప్రారంభమైన వర్షం సుమారు గంటసేపు కురిసింది. వడగల్లతో కూడిన వర్షం పడింది. చాలా రోజుల నుంచి ఎండ వేడితో ఇబ్బందులు పడిన ప్రజలు వర్షం పడటంతో కొంతవరకు ఉపశమనం పొందారు. కరెంట్‌కి అంతరాయం ఈదురు గాలులతో కూడిన వర్షాలకు చెట్లు కరెంటు తీగలపై స్తంభాలపై పడడంతో స్తంభాలు పక్క కొరిగాయి కొంతసేపు కరెంటు అంతరాయం కలిగింది. మండల విద్యాశాఖ అధికారులు తీగలపై పడ్డ చెట్లను తొలగించారు. విద్యుత్తును పునరుద్ధరించారు.



## పెద్దమ్మతల్లికి పంచామృతాభిషేకం





పాల్వంచ అర్బన్, మే 3 - (ప్రభాతవార్త):

మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసిన పెద్దమ్మతల్లి అమ్మవారికి శుక్రవారం పంచామృతాభిషేకం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకొని అమ్మవారికి పూజలు చేశారు. తీర్థప్రసాదాలు స్వీకరించారు. పంచామృతాలు, పసుపు, కుంకుమ, గాజులు, హారతి సమర్పించిన అనంతరం దేవాలయంలోని అమ్మవారి మూల విరాట్‌కు పంచామృతాలతో అభిషేకం అనంతరం పంచహారతులు, నివేదన నిరాజన మంత్రపుష్పం పూజలు చేశారు.

## ప్రజల్లో ధైర్యం నింపేందుకు పోలీసుల ఫ్లాగ్‌మార్చ్




దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛయుత వాతావరణంలో వినియోగించుకునే విధంగా వారికి ధైర్యం భరోసా కల్పించడం కోసమే పోలీసులు ఫ్లాగ్‌మార్చ్ ఉద్దేశ్యమని దుమ్ముగూడెం సీఐ బి.అశోక్‌బాబు తెలిపారు. మండల పరిధిలోని లక్ష్మీనగరం, ములకపాడు గ్రామాల్లో శుక్రవారం దుమ్ముగూడెం పోలీసులు, సీఆర్‌పీఎఫ్ 141 బెటాలియన్ సిబ్బంది ఫ్లాగ్‌మార్చ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా దుమ్ముగూడెం సీఐ మాట్లాడుతూ .. ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎన్నికల కమీషన్ నియమాలను పాటించాలని ఆయన ప్రజలకు తెలిపారు. ఎలక్షన్ కమీషన్ నియమాలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీఎఫ్ 141ఏ అసిస్టెంట్ కమాండెంట్ రేవంతిఅర్జునన్, సీఆర్‌పీఎఫ్ ఇన్స్‌పెక్టర్ పీ.కాశయ్య, నదాఫ్, దుమ్ముగూడెం ఎస్సై కేశవరావు, పలువురు సీఆర్‌పీఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బకు పశువుల కాపరి మృతి



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

మండల పరిధిలోని మహదేవపురం గ్రామానికి చెందిన పాయం లక్ష్మయ్య (55) అనే పశువుల కాపరి వడదెబ్బకు గురై శుక్రవారం మృతిచెందాడు. మృతుడు పాయం లక్ష్మయ్య రోజువారీగా పశువులు మేపడానికి గ్రామశివారులోకి పశువులను మేపడానికి వెళ్ళాడు. ఈ క్రమంలో వడదెబ్బకు గురై వాంతులు, విరోచనాలు అవ్వగా ఆరోగ్య విషమించి మృతిచెందాడు. మృతదేహాన్ని బీఆర్ఎస్ పార్టీ దుమ్ముగూడెం మండల అధ్యక్షుడు అన్నె సత్యనారాయణమూర్తి సందర్శించి నివాళులు అర్పించారు. మృతుడు పాయం లక్ష్మయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## దుర్గా చిత్ర షూటింగలో పాల్గొన్న నటుడు అప్పారావు



పాల్వంచ, మే 3 - (ప్రభాతవార్త):

దుర్గ చిత్రం మొదటి షెడ్యూల్ పూర్తి చేసుకొని మార్కండేయ మూవీస్ పతాకంపై నిర్మిస్తున్న చిత్రంలో జబర్దస్త్ ఫేమ్, సినిమా ఆర్టిస్టు అప్పారావు షూటింగ్‌లో పాల్గొన్నారు. చేనేత ఫ్యామిలీలో జన్మించినటువంటి ఒక యువకుని కథ ఈ దుర్గ. తన ఆశయాన్ని ఏ విధంగా నెరవేర్చుకున్నాడో అనే కథాంశంతో వస్తున్నటువంటి చిత్రం ఇది. ఈ చిత్రం షూటింగ్ 2-5-2024లో త షూటింగ్‌ను కొత్తగూడెం పరిసర ప్రాంతంలో చిత్రీకరించడం జరిగింది. సినీ నటుడు అప్పారావు మాట్లాడుతూ... ఈ చిత్రం ఖచ్చితంగా ప్రేక్షకులకు నచ్చుతుందని అన్నారు. ప్రతీ ఒక్కరూ చూడదగ్గ చిత్రమని అన్నారు. దర్శకుడు బొమ్మ హరిప్రసాద్, ఉప్పుల నాగరాజు, డాక్టర్ స్వామి పాల్గొన్నారు.

## నిరుపేద వృద్ధుడికి వీల్‌చైర్ అందజేత



పాల్వంచ అర్బన్, మే 3 - (ప్రభాతవార్త):

స్పైనల్ కార్డ్ పనిచేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్న వయోవృద్ధుడు అప్పారావుకు చలువాది ట్రస్టు అక్కున చేర్చుకుంది. ఆయన ఆరోగ్య పరిస్థితి, ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని సాయం చేసేందుకు ముందుకొచ్చింది. ఈ విషయం గురించి తెలుసుకున్న వెంటనే సదరు వ్యక్తికి ఎలాగైతే వీలుగా ఉంటుందే అదే విధంగా వీల్‌చైర్‌ను ఆర్డర్‌పై చేయించి శుక్రవారం చలువాది ప్రకాష్ చేతుల మీదుగా అందించారు. తన బాధను అర్థం చేసుకొని వీల్‌చైర్‌ను అందించినందుకు చలువాది కుటుంబానికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చలువాది ప్రకాష్, రాజ్యలక్ష్మీ దంపతులు, దోగుపరిసత నగేష్, వనమా మ్య, సాయివర్షిత్, సాయి రూహి, ప్రేమ్‌కుమార్, సాయి ఎస్ఆర్‌వీ పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న నాటుసారా పట్టివేత

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

తోగ్గూడెం గ్రామశివారులో హెడ్‌కానిస్టేబుల్ ప్రసాద్ తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా .. ఒక వ్యక్తి అక్రమంగా నాటుసారాను తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. సుజ్ఞానపురం గ్రామానికి చెందిన భూక్యాలాల్ అనే వ్యక్తి పోలీసులను చూసి కంగారు పడుతుండగా అతడిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద 40 లీటర్ల నాటుసారాను స్వాధీన పరుచుకున్నారు. నాటుసారాను, మోటార్ సైకిల్‌ను నిందితుడు భూక్యాలాల్‌ను పోలీసు స్టేషన్‌కు తరలించగా .. ఎస్సై కేశవరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తిర్మలాపూర్ అంగన్వాడీ కేంద్రంలో హెల్త్ డే

గొల్లపల్లి,(ప్రభాతవార్త :

గొల్లపల్లి మండలంలోని తిర్మలాపూర్ అంగన్వాడీ-3 కేంద్రంలో సూపర్వైజర్ మమత ఆధ్వర్యంలో ఎన్‌హెచ్‌డి వన్ న్యూట్రిషన్ హెల్త్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లల యొక్క బరువులు ఎత్తులు జబ్బ చుట్టుకొలత గర్భిణీ స్త్రీల బరువులు తీసి తల్లులకు పిల్ల యొక్క పెరుగుదల పర్యవేక్షణపైన అవగాహన కలిగించారు. పిల్లలకు బాలామృతం, ఎగ్స్ పంపిణీ చేశారు. గర్భిణీ స్త్రీలు బాలింతలు పిల్లలు పెద్దలు వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గూర్చి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత అంగన్వాడీ టీచర్ హరిత, ఆయా రమ్యశ్రీ పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీశిర్డి సాయిబాబా వార్షికోత్సవం

**మంగపేట మే3, ప్రభాతవార్త**

మంగపేట మండలంలోని కమలాపురంలో శ్రీశిర్డి సాయిబాబా ఆలయంలో 14వ వార్షికోత్సవం శుక్రవారం వైభవంగా జరిగింది. ఉదయం నుండే ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భక్తులకు అన్నధానం నిర్వహి ంచా రు.కమలాపురంలోని శ్రీశిర్డి సాయిబాబా ఆలయంలో వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జాము నుండే నుండి సాయిబాబాకి అభిషేకం, ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఆలయ పూజారులు చుండూరు రామసుబ్బారావు శర్మ, భర్తిపూడి ఆంజనేయ శర్మ, బెల్లంకొండ ఈశ్వరానంద శర్మ, మారెళ్ళపూడి సతీష్ శర్మ నిర్వహించారు. బందోబస్తులో బాగంగా ఏటూం`నాగారం ఏఎస్పీ గీతే మహేష్ బాబా సాహెబ్, మంగపేట ఎస్ఐ రవికుమార్



హాజరయ్యారు. భక్తులకు తీర్ధ ప్రసాధాలు అందించిన అనంతరం భక్తులకు సుమారు 3వేల మందికి అన్న ప్రసాధాన్ని అందించారు. సాయంత్రం శ్రీశిర్డీ సాయిబాబా ఉత్సవ విగ్రహాన్ని గ్రామంలో ఊరేగిస్తూ సాయిబాబా పాటలతో శ్రీహేమాచల భజన బృంధం, భక్తులను అలరించారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాలెట్ యూనిట్ల ర్యాండమైజేషన్ పూర్తి : కలెక్టర్ ప్రియాంక ఆల



**కొత్తగూడెం కలెక్టరేట్, మే3 – ప్రభాతవార్త:**

జిల్లాకు కేటాయించిన బ్యాలెట్ యూనిట్ల ర్యాండమైజేషన్ పూర్తి అయిందని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల ప్రకటించారు. జిల్లాకు కేటాయించిన 1931 బ్యాలెట్ యూనిట్లను కొత్తగూడెం ఆర్డీవో కార్యాయలంలో రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో ర్యాండమైజేషన్ చేశామన్నారు. నియోజకవర్గాల వారిగా పినపాకకు 312, ఇల్లెందు 302, కొత్తగూడెం 632, అశ్వరావుపేట 460, భద్రాచలం 225 బ్యాలెట్ యూనిట్లను కేటాయించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఆర్డీవో మధు, తహసిల్దార్ పుల్లయ్య, ఎలక్షన్ డిప్యూటి తహసిల్దార్ రంగాప్రసాద్, ఎలక్షన్ సిబ్బంది నవీన్, వివిధ పార్టీల నాయకులు భాజపా నోముల రమేశ్, కాంగ్రెస్ లక్ష్మన్ అగర్వాల్, ఆప్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



**పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలిః కలెక్టర్ ప్రియాంక ఆల**

పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తుదారులు వారి నియోజకవర్గ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్‌లలో వారి ఓటుహక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రియాంక ఆల సూచించారు. ఈనెల 4 నుంచి 6తేదీల్లో ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల సమయాల్లో ఓటుహక్కును వినియోగించుకోవచ్చన్నారు. పినపాకలో ఇందిరా క్రాంతి పథకం (మణుగూరు తహసిల్దార్ కార్యాలయం పక్కన), ఇల్లెందు తహసిల్దార్ కార్యాలయం, కొత్తగూడెం రెవిన్యూ డివిజనల్ (ఆర్డీవో) కార్యాలయం, అశ్వరావుపేట వ్యవసాయ కళాశాలలో, భద్రాచలం రెవిన్యూ డివిజినల్ కార్యాలయంలో ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకున్న వారు 4696 మంది ఉన్నట్లు తెలిపారు.

# సరైన గుర్తింపు లేకనే...

### కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరనున్న ముగ్గురు కౌన్సిలర్లు.?

### మూడు వేల మంది అనుచరులతో ఈ నెల 5న భారీగా చేరేందుకు రంగం సిద్ధం

### కాంగ్రెస్ నాయకుల తీరు నచ్చకనే గులాబి గూటికి...

**కొత్తగూడెం, మే 3 – ప్రభాతవార్త:**

"ప్రస్తుతం అధికారం పార్టీలో ఉంటే ఏదో ఒక హోదా వస్తుంది... మంచి గుర్తింపు ఉంటుంది.. తమకు రాజీకయ భవిష్యత్తు బాగా ఉంటుందని భావించి పార్టీలు మారిన నాయకులకు ఇప్పుడు చుక్కెదురవుతోంది... ఎందుకంటే ఎన్నో ఆలోచనలు, ఆశలు, ఇతరుల ప్రేరేపణలతో పార్టీలు మారిన వారంతా ఎందుకు పార్టీలు మారాం రా బాబోయ్.. ఉన్న పార్టీలో ఉన్నా సరిపోయేది... పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్టు అయింది తమ పరిస్థితి అంటూ మనోవేదన చెందుతున్నారు. తాజాగా బీఆర్ఎస్ పార్టీలో నుంచి కాంగ్రెస్ గూటికి చేరిన కొత్తగూడెం మున్సిపాలిటీకి చెందిన ముగ్గురు కౌన్సిలర్లు హస్తం పార్టీలో ఉండలేక... తమకు తగిన గుర్తింపు ఇవ్వడం లేదని, పార్టీలు మారామని మరీ చులకనగా చూస్తున్నారని, తాజాగా హస్తంలోకి భారీగా వలసలు రావడంతో ఆ పార్టీ నాయకులు చులకనగా చూస్తున్నారంటూ కౌన్సిలర్లు మళ్లీ గులాబీ గూటికి చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది. దాదాపు పార్టీ మారేందుకు అంతా సిద్ధమైందని, ఈనెల 5వ తేదీన లాంఛనంగా పార్టీలో చేరనున్నట్లు చెప్పకనే చెప్తున్నారు.

**సరైన గుర్తింపు లేకనే...**

ప్రస్తుతం ఏ పార్టీలో చూసినా ఇతర పార్టీల నుంచి వలసలు వచ్చినా వారే ఎక్కువగా కనపడారు. పార్టీ పుట్టినప్పటి నుంచి అందులో ఉండి పనిచేసిన వారు ఒక్కరూ లేరనే చెప్పాలి. ఎన్నికల సమయంలో, లేదా పార్టీకి మంచి గుర్తింపు ఉన్న సమయంలో ఇతర పార్టీలను వీడి ఆ పార్టీ గూటికి చేరడం పరిపాటిగా మారింది. అయితే అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలోకి పార్లమెంట్ ఎన్నికల నేపద్యంలో భారీగా చేరికలు జరగడంతో పార్టీలు మారిన వారికి తగిన గుర్తింపు ఇవ్వడం లేదని పార్టీలో చేరిన నాయకులు, కౌన్సిలర్లు పెదవి విరుస్తున్నారు. నాయకుల తీరుపై అసహనం వ్యక్తం



చేస్తున్నారు. వారు కూడా ఒకప్పుడు పార్టీలు మారినవారేనని, ఇప్పుడు తాము పార్టీలు మారితే ఎందుకు ఇలా చేస్తున్నారని, పార్టీలో సీనియర్ నాయకులకు మంచి గుర్తింపు ఇవ్వకుండా, ఇతర పార్టీల నుంచి ఇప్పుడిప్పుడు పార్టీలో చేరుతున్న వారిని అందలం ఎక్కిస్తున్నారని, సభలు, సమావేశాల్లో సభా వేదికలపై తగిన గుర్తింపు ఇవ్వడం సరికాదంటున్నారు. నాయకుల తీరుపై విస్తు చెందిన ముగ్గురు కౌన్సిలర్లు పార్టీ మారనున్నట్లు స్పష్టమైంది. ఎంపీ వద్దిరాజు సమక్షంలో ఈ నెల 5వ తేదీన భారీ ఎత్తున బీఆర్ఎస్‌లో చేరనున్నట్లు వార్తలు వినవస్తున్నాయి.

**కాంగ్రెస్ నాయకుల తీరు నచ్చకనే గులాబి గూటికి...**

అధికారంలో ఉన్నాం కదా.. ఏం చేసినా చెల్లుతుందని అనుకుంటున్నారో ఏమో కానీ ఆ పార్టీ నాయకుల తీరుపై ఇప్పటికే జిల్లాలో అసమ్మతి వర్గం బయల్దేరింది. అందులో ఉన్న సీనియర్ నాయకులనే పక్కనపెట్టి కొత్త వారికి ప్రాధాన్యత ఇస్తుండటంతో కార్యకర్తలు ఒకింత అసహనం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇటీవల పార్టీలో చేరిన ముగ్గురు కౌన్సిలర్లు నాయకుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ మరలా బీఆర్ఎస్‌లో చేరేందుకు సిద్ధమయ్యారు. తమతో పాటు సుమారు 3 వేల మంది అనుచరులతో కలిసి పార్టీ మారనుండటంతో కొత్తగూడెంలో కాంగ్రెస్ పార్టీకి షాక్ తగలనుందని పలువురు చెప్తున్నారు. కౌన్సిలర్లు బీఆర్ఎస్‌లో చేరితే మాత్రం వారి వెంటే అసహనంతో ఉన్న కార్యకర్తలు, చోటా మోటా నాయకులు కూడా బీఆర్ఎస్‌లో చేరే అవకాశాలు కూడా లేకపోలేదు. ఏది ఏమైనా కానీ పార్లమెంట్ ఎన్నికల పుణ్యామా అని జిల్లాలో పార్టీల ఫిరాయింపులు, జంపింగ్‌లు, చేరికలు ఇప్పుడు చర్చనీయాంశమైంది.

# కాంగ్రెస్‌లో చేరిన మేయర్

### కకావికలమవుతున్న బిఆర్ఎస్

### 29కు చేరిన కాంగ్రెస్ బలం



**ఖమ్మం బ్యూరో, మే3, ప్రభాతవార్త:**

బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారు. శుక్రవారం ఖమ్మంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో చేరుతున్నట్లు మేయర్‌తో పాటు కార్పొరేటర్లు రాంపూడి సరిత, కొత్తపల్లి నీరజలు ప్రకటించారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చాక రాష్టం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుందని అలాగే మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అద్వర్యంలో జిల్లా అభివృద్ధిలో దూసుకుపోతున్నందున తాము పార్టీని వీడి కాంగ్రెస్‌పార్టీలో చేరుతున్నట్లు వారు ప్రకటించారు. ఈ సందర్బంగా విలేకర్ల సమావేశంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ బీఆర్ఎస్ అభివృద్దినిరోదక పార్టీ అని పార్లమెంట్ అనంతరం ఆ పార్టీ ఉండబోదని జోస్యం చెప్పారు. జిల్లా అభివృద్దిని కోరుకునే ప్రతి ఒక్కరు కాంగ్రెస్‌పార్టీకి మద్దతు ఇచ్చి రానున్నపార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్దిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# నేరాల నియంత్రణకు నిఘా వ్యవస్థను మరింత పటిష్టం

### పోలీస్ కమీషనర్ సునీల్‌దత్



**క్రైం,ఖమ్మం, మే 3, ప్రభాతవార్త:**

నేరాల నియంత్రణకు పోలీస్,పెట్రోలింగ్,నిఘా వ్యవస్థను మరింత పటిష్ట పరచాలని పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ అన్నారు.శుక్రవారం పోలీస్ కమీషనర్ కార్యాలయంలో వైరా డివిజన్ పోలీస్ అధికారులతో జరిగిన నేర సమీక్ష సమావేశంలో పోలీస్ స్టేషన్ల వారిగా నమోదైన గ్రేవ్, నాన్‌గ్రేవ్ కేసులలో చేసిన దర్యాప్తు, విచారణ స్థితిగతులు,పెండింగ్ కేసుల పురోగతిపై పోలీస్ కమీషనర్ సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ బాదితులకు న్యాయం జరగాలంటే కేసుల దర్యాప్తులో క్యాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ వుండాలని, నేరం జరిగాక ఘటనా స్థల పరిశీలన, సాక్ష్యాదారాలు సేకరణ, కేసు నమోదు, నిందితుల ఆరెస్టు, దర్యాప్తు, చార్జిషీటు దాఖలు, కోర్టు ట్రయిల్స్ వరకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో ప్రణాళిక బద్దంగా ముందుకు వెళ్లాలని దిశా నిర్దేశం చేశారు. దొంగతనాల నియంత్రణ, చోరి సోత్తు, రికవరీ, పాత నేరస్తుల కదలికలపై పోలీసు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో పోలీస్ పెట్రోలింగ్ ముమ్మరం చేస్తూ, రాత్రి గస్తీ పెంచాలన్నారు. అదే విధంగా బస్టాండ్లలో ప్రజలు రద్దీగా ఉండే ప్రదేశాలు విజబుల్ పోలీసింగ్ అమలు చేయాలని సూచించారు. బహిరంగ మద్యపానం, పబ్లిక్ న్యూసెన్స్, రాష్ డ్రైవింగ్, రాత్రి సమయాల్లో సమయానికి మంచి షాపులు తెరవడం వంటి వారిపై సిటీ పోలీస్ యాక్టు అమలు చేసి కోర్టులో హాజరు పరచాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలను సందర్శించి సైబర్ నేరాలు,సిసి కెమోరాల ఉపయోగం, మత్తు పదార్ధాల వలన కలిగే అనార్ధాల ఆర్దిక పరమైన మోసాలపై అవగాహన కల్పించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనాలు వేగాన్ని నియంత్రించడానికి రోడ్డుపై బారిగెట్స్,కోన్స్‌లను ఏర్పాటు చేయాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు, వాహనాల తనిఖీలు నిర్వహించాలని అధికారులకు సూచించారు.లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో సరిహద్దు రాష్ట్రాల మీదుగా వచ్చే గంజాయి, నగదు, మద్యం అక్రమ రవాణాను నియంత్రించాలని అన్నారు. చెక్‌పోస్టులను విధిగా తనిఖీ చేయాలని, అదే విధంగా గత ఎన్నికల్లో జరిగిన నేరాలను సమీక్షించి ఆయా ప్రాంతాల్లో మరోసారి పునరావృత్తం కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో వైరా ఏసిపి రహెమాన్, సిసిఆర్బి, ఏసిపి సాంబరాజు, సిఐలు సాగర్, మధు,ఎస్సైలు పాల్గొన్నారు.

# సప్లమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహణ

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఈవీఎంలకు సప్లమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియను వివిధపార్టీ ప్రతినిధుల సమక్షంలో జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ 14భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో 39మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని, అదేవిధంగా వరంగల్ 15ఎస్సీ నియోజక వర్గంలో 42మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున బ్యాలెట్ యూనిట్లను అదనంగా ఏర్పాటు చేయాల్సి వచ్చిందని వివరించారు. అందు కొరకు భారత ఎన్నికల కమిషన్ నుంచి వచ్చిన ఈవీఎంలను సప్ల మెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించి కేటాయింపులను చేపడు తున్నామన్నారు. జనగామ నియోజకవర్గంలోని 278పోలింగ్ కేంద్రాలకు గాను 125శాతం చొప్పున బ్యాలెట్ యూనిట్లు 695 కేటాయించడం జరిగిందని, అదేవిధంగా ఘన్‌పూర్ నియోజకవర్గంకు 295పోలింగ్ కేంద్రా లకు బ్యాలెట్ యూనిట్లు 125శాతం చొప్పున 738కేటాయించడం జరిగిందని, పాలకుర్తి నియోజకవర్గంలో 296పోలింగ్ కేంద్రాలకు 125శాతం



చొప్పున 740బ్యాలెట్ యూనిట్లు కేటాయించడం జరిగిందన్నారు. మొత్తంగా 869పోలింగ్ కేంద్రాలకు 2173బ్యాలెట్ యూనిట్లు కేటాయించామన్నారు. అంతేగాకుండా 181బ్యాలెట్ యూనిట్లు రిజర్వులో కూడా ఉంచామన్నారు. ఈ సప్లమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, అఖిలపక్ష పార్టీ ప్రతినిధులు, కలెక్టర్ కార్యాలయ ఏవో రవీం దర్, ఎన్నికల సెక్షన్ తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎన్నికల సెక్షన్ సిబ్బంది బాలు, సతీష్ పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు కలెక్టర్ అభినందన

*భూపాలపల్లి, ఎప్రిల్03, ప్రభాతవార్త*

పదవ తరగతి పరీక్షలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా శుక్రవారం అభినందించారు. మార్చి 2024లో నిర్వహించిన పదవ తరగతి పరీక్షలలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల కస్తూరిబా విద్యాలయంకు చెందిన కొత్తూరు అంజన, పెద్దాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఊరుగొండ సాహిత్య, గాంధీనగర్ మహాత్మ జ్యోతిరావు పూలే విద్యార్థిని గడ్డం అక్షయ, ముత్యాల అభినయలు జీపీఏ 10 సాధించిన సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ భవేశ్‌మిశ్రా పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు ప్రభుత్వం అందించిన ప్రభుత్వ పాఠశాలల్లో కష్టపడి చదివి మొదటి స్థానంలో నిలవటం పట్ల అభినందించారు. ఉన్నత చదువులు కష్టపడి చదివి పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు సేవలందించడానికి మీ వంతు కృషి



చేయాలని, తల్లిదండ్రుల కలలు సాకారం చేసేలా ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి ఎన్ రాంకుమార్, చిట్యాల మండల విద్యాశాఖాధికారి కొడెం రఘుపతి, ఎఎంఒ కాగితపు లక్ష్మన్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు టి శాంత, ఆశీరాన్వదం, పరీక్షల సహా యకులు కుసుమ కృష్ణమోహన్, స్పెషల్ ఆఫీసర్ సుమలత, అకౌంటెంట్ మీనా తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలు కల్పించాలి

*మొదటి పేజీ తరువాయి*

వయోవృద్ధులు, దివ్యాంగులకు సరైన ఏర్పాట్లను పూర్తి చేయాలని, వేసవి దృష్ట్యా పోలింగ్ కేంద్రాల వద్ద నీడ, త్రాగునీరు, వైద్య సేవలతో పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచాలని, సెక్టార్ అధికారులు పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లను పోలింగ్‌కు ముందే పరిశీలించాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ కౌసల్య దేవి, డిపిఓ కల్పన, డిఎంహెచ్వో డాక్టర్ వెంకటరమణ, ఇతర నోడల్ అధికారులు కలెక్టరేట్ పర్యవేక్షకులు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ నగరంలో పోలీసు ఫ్లాగ్‌మార్చ్

**ప్రజలు నిర్భయంగా తమ ఓటుహక్కు వినియోగించుకోవాలి**

**పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝూ**

*పోచమ్మ మైదాన్, మే 03 ప్రభాతవార్త*

పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడంలో భాగంగా స్థానిక పోలీసులతో పాటు సెంట్రల్ జోన్ పోలీసుల ఆధ్వర్యంలో మట్టెవాడ, ఇంతేజార్ గంజ్ పోలీసు స్టేషన్ల పరిధిలో పోలీసు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీసుకమిషనర్ అంబర్ కిశోర్ ఝూ పాల్గొన్న ఈ కవాతు మండి బజార్, చౌరస్తా మీదుగా వరంగల్ రైల్వే స్టేషన్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా తమ ఓటుహక్కు వినియోగించుకోవాలని,





అర్బన్ ప్రజల ఓట్ల శాతం పెంచడంతో పాటు ఎన్నికల వేళ శాంతిభద్రతలపై ప్రజలు నమ్మకం కలిగించేందుకు ఈ కవాతు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కవాతులో మూడు కంపెనీల సిఆర్‌పిఎస్ సివిల్, డిస్ట్రిక్ గార్డ్స్ పోలీసులు పాల్గొనడంతో పాటు ఈ కార్యక్రమంలో డిసిపి అబ్దుల్ బారీ, ట్రైనీ ఐపిఎస్ శుభం నాగ్, సిఆర్‌పిఎఫ్ డిప్యూటీ కమాండెంట్ భగత్, ఏసిపిలు నందిరామ నాయక్, దేవేందర్ రెడినడ, తిరుమల్, సెంట్రల జోన్ ఇన్స్‌పెక్టర్లు, ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఎన్నికల విధులు నిష్పక్షపాతంగా నిర్వహించాలి

*మరిపెడ,మే3,ప్రభాతవార్త*



త్వరలో జరుగబోయే లోక్‌సభ ఎన్నికలను అధికారులు నిష్పక్షపాతంగా నిర్వహించాలని ఎన్నికల ప్రధాన అబ్జర్వర్ రజిత్‌రాజ్ అన్నారు. శుక్రవారం తొర్రూరు ఆర్డీవో నర్సింహులు, స్థానిక తహశీల్దారు సైదులు ఆధ్వర్యంలో మున్సిపాలిటి కేంద్రంలో పోలింగ్ బూత్‌లను పరిశీలించి పలుసూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద కనీస మౌలిక సదుపాయాలతోపాటు వేసవి దృష్ట్యా టెంట్లు, త్రాగునీరు, మెడికల్ కిట్లు, ఓఆర్ఎస్ పాకెట్‌లు అందుబాటులో ఉంచాలన్నారు. వికలాంగుల కొరకు ప్రత్యేక ర్యాంపు ఏర్పాటు చేయాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో అందరిని సమానదృష్టిలో చూడాలని పక్షపాతంతో వ్యవహరించవద్దన్నారు. భారత ఎన్నికల కమిషన్ నిర్ధేశించిన మార్గదర్శకాల ప్రకారం అధికారులు వ్యవహరించాలన్నారు. ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరిగినా పివోలదే బాధ్యత అన్నారు. ఎన్నికల్లో డబ్బు, మద్యం పంపిణీ జరుగకుండా చూసే బాద్యత ఎన్నికల సిబ్బందిపై ఉందన్నారు. ప్రతి ఓటరుకు ఓటరు సమాచార స్లిప్పులు పంపిణీ చేయాలన్నారు. ఆయన వెంట బిఎల్‌వోలు తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా రాకేష్‌రెడ్డి

*మొదటి పేజీ తరువాయి*

ప్రతినిధిగా పనిచేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నుంచి వరంగల్ పశ్చిమ టికెట్ ఆశించారు. టికెట్ రాకపోవడంతో అతను బీఆర్ఎస్‌లో చేరారు.

**27వ తేదీన బై ఎలక్షన్..**

గత పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పల్లా రాజేశ్వరరెడ్డి విజయం సాధించిన విషయం తెలిసిందే. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా విజయం సాధించారు. దీంతో ఈ స్థానం ఖాళీ అయ్యింది. దీంతో ఈ స్థానంలో ఈనెల 27న బై ఎలక్షన్ నిర్వహించ నున్నారు. కాగా, ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థిని ప్రకటించింది. తీన్మార్ మల్లన్న కాంగ్రెస్ తరుఫున పోటీచేయనున్నారు. శుక్రవారం ఆయన నామినేషన్ కూడా దాఖలు చేశారు. శుక్రవారం నుంచి 9వ తేదీ వరకు నల్లగొండ కలెక్టరేట్‌లో నామినేషన్లు స్వీకరించనున్నారు. 10 నుంచి నామి నేషన్లను పరిశీలించనున్నారు. 13వ తేదీ వరకు నామినేషన్ల ఉప సంహరణకు తుది గడవు ప్రకటించారు. ఈనెల 27వ తేదీన ఎలక్షన్ నిర్వ హించనున్నారు. జూన్ 5వ తేదీన ఫలితాలు వెలువడనున్నాయి. ఈ ఎన్నికల్లో 4,61,806 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

## వామన్‌రావు దంపతుల హత్య వ్యవహారంపై విచారణ

*వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :*

తెలంగాణలో సంచలనం సృష్టించిన న్యాయవాదులు గుట్టు వామన్‌రావు దంపతుల హత్య వ్యవహారంపై సుప్రీంకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. వామన్‌రావు దంపతుల హత్యపై ఉన్నతస్థాయి విచారణ జరిపించాలని సుప్రీంకోర్టులో వామన్‌రావు తండ్రి కిషన్‌రావు పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యవహారంపై తాజాగా సీఐడీతో లేదా సీబీఐతో అయినా తిరిగి విచారణ జరిపించేందుకు తమకు అభ్యంతరం లేదని సుప్రీం కోర్టుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫు న్యాయవాది తెలిపారు. ఈ కేసులో నిందితులను కూడా ప్రతివాదులుగా చేర్చి వారికి కూడా నోటీసులు ఇవ్వాలని పిటీషనర్‌కు సుప్రీం కోర్టు ఆదేశించింది. ప్రస్తుతం నిందితులంతా బెయిల్‌పై ఉన్నారని కోర్టుకు పిటిషనర్ తరుపు న్యాయవాది తెలిపారు. వారి వాదనలు కూడా విన్న తర్వాతనే తదుపరి నిర్ణయం తీసుకుంటామని జస్టిస్ ఎంఎం సుందరేష్, జస్టిస్ ఎస్‌వీఎస్ బట్టిల ధర్మాసనం తెలిపింది. సీఐడీతో మరోసారి విచారణ జరిపించడానికి అభ్యంతరం లేదన్న రాష్ట్ర ప్రభుత్వ వాదనలను సుప్రీం ధర్మాసనం రికార్డు చేసింది. సీఐడీ లేదా సీబీఐతో విచారణ జరిపించే విషయంపై సమాధానం చెప్పాలని నిందితులకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. కేసుకు సంబంధించిన వివరాలను మరికొన్ని డాక్యుమెంట్లు సీడీలు అందించేందుకు పిటీషనర్‌కు సుప్రీం కోర్టు ధర్మాసనం అనుమతి ఇచ్చింది. కాగా,2021 ఫిబ్రవరి 17న పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కలవచర్లలో కారులో వెళ్తున్న లాయర్ వామన్‌రావు, ఆయన సతీమణి నాగమణి నడిరోడ్డుపై కిరాతకంగా హత్య చేసిన విషయం తెలిసిందే. కారులో వెళ్తున్న దంపతులను నడిరోడ్డుపై అడ్డగించి నరికి చంపారు. మంథని మండలం గుంజపడుగు చెందిన గట్టు వామన్‌రావు, ఆయన భార్య నాగమణి హైకోర్టులో న్యాయవాదులుగా పనిచేసేవారు.